నేడు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తుంగతుర్తికి రాక

➤ మిగతా 3వ పేజీలో..



# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



అందరం కలిసి పర్యావరణాన్ని రక్షించాలి- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

➤ మిగతా 2వ పేజీలో..



సూర్యాపేట | బుధవారం | 21-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 178 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై దుమారం


### పెట్టి తీరుతాం..టచ్ చేస్తే అంతేనంటూ సిఎం రేవంత్ హెచ్చరిక

- సచివాలయం ముందు ఏర్పాటుకు నిర్ణయం
- తీవ్రగా తప్పుపట్టిన బిఆర్ఎస్ నేత కెటిఆర్
- పెట్టి తీరుతాం..టచ్ చేస్తే అంతేనంటూ సిఎం రేవంత్ హెచ్చరిక
- రాజీవ్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు



హైదరాబాద్,ఆగస్టు 20( (( నిజం చెపుతాం న్యూస్ )

ప్రస్తుతం తెలంగాణలో విగ్రహాల వార్ నడుస్తోంది. విగ్రహాలకు సంబంధించి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న అధికార కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్ గట్టిగానే విమర్శలు చేస్తోంది. సమస్యలను పక్కదారి పట్టించే డ్రామాలంటూ బిజెపి మరోవైపు ఎదురుదాడికి తెగించింది. తాము అధికారంలెకి వస్తే సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఘాటు వ్యాఖ్యలు పెనుదుమా రాన్ని రేపుతున్నాయి. కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి సీఎం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించు కుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుం టున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా? నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా?. అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు... బిడ్డా.. మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా? బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తా మని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఇవే తార్కాణాలు అని ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండు ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు.



## జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమం

- గ్రామాల బలోపేతం లక్ష్యంగా నిధులు
- స్థానిక సంస్థల అభివృద్ధి కోసం 1,452 కోట్లు విడుదల
- పంచాయితీరాజ్ సమీక్షలో చంద్రబాబు వెల్లడి

అమరావతి,ఆగస్ట్20(( నిజం చెపుతాం న్యూస్ )

వచ్చే జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమం నిర్వహిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని సీఎం తెలిపారు.పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్ర వాటా రూ. 500 కోట్లు విడుదల చేస్తామని సీఎం చెప్పారు.పంచాయతీ రాజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు నింపుతామని అన్నారు. పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేస్తామన్నారు. ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏం అవసరమో గుర్తించి.. ఆ సదుపాయాలను కల్పిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సంబంధిత శాఖా అధికారులు పాల్గొన్నారు. ఇదిలాఉంటే.. స్థానిక సంస్థల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,452 కోట్ల నిధులు విడుదల చేసింది. స్థానిక సంస్థల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని.. సీఎం చంద్రబాబు సూచనల మేరకు నిధులు విడుదల చేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తే.. తాము బలోపేతం చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల కోసం రూ. 1452 కోట్ల నిధుల విడుదల చేసింది కూటమి ప్రభుత్వం.. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తున్నట్టు పేర్కొంది.. గ్రామ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ. 998 కోట్లు, అర్బన్ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ. 454 కోట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల బలోపేతమే ప్రజా కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేశాం. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. మేం వాటిని బలోపేతం చేస్తున్నాం అన్నారు.. గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి అని మహాత్మా గాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది అన్నారు. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. ఈ నిధులతో గ్రామ, వార్డు స్థాయిల్లో పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## సమస్యలను పక్కదారి పట్టించే చర్యలు

### కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై బండి విమర్శలు



కరీంనగర్,ఆగస్టు 20(( నిజం చెపుతాం న్యూస్ )

అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీ స్కీమ్‌ల హామీలపై చర్చను డైవర్ట్ చేయడానికే విగ్రహాల లొల్లిని తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల సవాళ్లు, ప్రతి సవాళ్లు ప్రజల దృష్టిని మళ్ళించడానికే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతులు ఆందోళన చెందుతుంటే.. మీకు విగ్రహాల సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. విగ్రహాల సవాళ్ళతో ఏమైనా ఉపయోగం ఉందా అని నిలదీశారు. రైతు రుణమాఫీ ఒక బోగస్ అంటూ విమర్శించారు.ఆరు గ్యారంటీ స్కీమ్‌ల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఎన్నికలకు ముందు కీలక నిర్ణయం

### కొత్త ఇమ్మిగ్రేషన్ కార్యక్రమానికి బైడెన్ శ్రీకారం



వాషింగ్టన్,ఆగస్ట్20(( నిజం చెపుతాం న్యూస్ )

: అమెరికన్ సిటిజన్ షిప్ గల వారి ఇమ్మిగ్రెంట్ల జీవిత భాగస్వాములకు సిటిజన్ షిప్ కార్యక్రమాన్ని అధ్యక్షుడు జో బైడెన్ ప్రారంభించారు. చట్ట విరుద్ధంగా అమెరికాలోకి వచ్చి దీర్ఘకాలంగా పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్న వారి కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వచ్చే నవంబర్ ఐదో తేదీన దేశాధ్యక్ష ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కొత్త ఇమ్మిగ్రేషన్ చట్టం అమలు చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ చట్టంతో అమెరికా పౌరసత్వం గల భార్యతోపాటు ఇద్దరు పిల్లలతో జీవిస్తున్న మిగౌల్ అలెమన్ అనే ఉబెర్ డ్రైవర్ (39)కి అమెరికా పౌరసత్వం లభిస్తుంది. నాలుగేండ్ల వయస్సులోనే అలెమన్.. మెక్సికో నుంచి అమెరికాకు వచ్చాడు.

## కోల్‌కతా హత్యాచార ఘటనపై సుప్రీం విచారణ

- విచారణకు సంబంధించి స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ,ఆగస్ట్20( నిజం చెపుతాం న్యూస్ )

కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో మహిళా వైద్యురాలిపై అత్యాచారం,హత్య కేసుపై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. సూమోటోగా తీసుకున్న కేసును విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు పని ప్రదేశాల్లోనే భద్రత లేకపోయే వారికి సమానత్వం ఎక్కడ వస్తుందని ప్రశ్నించారు. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ.. కోల్‌కతా అత్యాచారం కేసును హైకోర్టు విచారిస్తోందని తెలుసు కానీ ఈ దుర్ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఓ వైద్యుల భద్రతకు సంబంధించిన అంశం కావడంతో సూమోటోగా తీసుకొని విచారిస్తున్నాం అని అన్నారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ కూడా ఆలస్యంగా దాఖలయ్యింది. ఆ ఎఫ్ఐఆర్‌లో హత్య ప్రస్తావన ఉందా?. కేసును ఆత్మహత్యగా చెబుతున్నప్పుడు ప్రిన్సిపాల్ ఏమి చేస్తున్నారనేది అతిపెద్ద ప్రశ్న' అని చీఫ్ జస్టిస్ అడిగారు. దీనిపై విచారణ చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ తన విచారణకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును కోర్టు ముందు ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తు స్థితిని కూడా తెలియజేయాలని సూచించింది.

## రుణమాఫీపై ప్రభుత్వం దోబూచులాట

- 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు బిఆర్ఎస్ పిలుపు
- మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు
- వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు



హైదరాబాద్,ఆగస్ట్20((నిజం చెపుతాం న్యూస్ )

రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే.. మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని.. కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురిచేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని.. కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందని అన్నారు. ఇక బ్జడెట్‌లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని తెలిపారు. బ్జడెట్‌లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు తీవ్రంగా మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి.. మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళా నికి గురిచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 40? మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ది చేకూరలేదని, క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ లాగే బీసీ కులగణన జరిగి తీరాలి- జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20 (నిజం చెపుతాం)ఎస్సీ లోని అన్ని కులాలకు సమన్యాయం జరగాలని అందరికీ సమానమైన వాటా దక్కాలని మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం నిర్విరామంగా, నిరంతరంగా, రాజీలేకుండా పోరాటం చేసి విజయం సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,ఆత్మీయులు మందకృష్ణ మాదిగ అన్నను ఈరోజు హైదారాబాద్ లోని వారి నివాసంలో కలిసి అభినందించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ 1931 వ సంవత్సరం నుండి ఈరోజు వరకు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను జరిపి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని బీసీలు కూడా పోరాటం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు బీసీల సుదీర్ఘ పోరాటాన్ని బీసీల ఆకాంక్షలను గౌరవించి కేంద్ర ప్రభుత్వం ఇకనైనా సమగ్ర కులగణను చేపట్టి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వార్డు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ లాగా బీసీల కులగణన జరపాలని జాజుల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకర్ధం కందగట్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం..



సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతా%శీ

ప్రారంభించిన %ూ×జజ% సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి.

కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు, %ూ×జజ% సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి లు పిలుపునిచ్చారు. మంగళవారం రాంరెడ్డి వరూధినీ దేవి జ్ఞాపకార్ధం లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వారి సహకారంతో ఆత్మకూర్ (ఎస్) మండలంలోని కందగట్ల గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ శిబిరం ద్వారా కందగట్ల గ్రామంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు వేల రూపాయలు డబ్బులు వెచ్చించి వైద్యం చేసుకోకుండా లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత సేవలు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ చైర్మన్, మాజీ %మీూ% దోసపాటి గోపాల్ తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు, ఆత్మకూరు (%వా%) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందగట్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్ స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడేందుకు పునరంకితమవుదాం..



సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతా న్యూస్

రాజీవ్ వల్లే దేశంలో సాంకేతిక విప్లవం

ఆయన కృషితోనే ఐటీ, టెలికాం రంగాల అభివృద్ధి

దేశ యువతకు రాజీవ్ ఒక స్ఫూర్తి

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డలో రాజీవ్ విగ్రహం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారన్నారు. "రాజ్యాంగ సవరణలు తీసుకొచ్చి గ్రామ పంచాయతీలకే సర్వ హక్కులు, అధికారాలు కల్పించారు రాజీవ్ గాంధీ. స్థానిక సంస్థలను బలోపేతం చేశారు.దేశంలో మహిళలకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించారు. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి పేదల చేతిలో అధికారం పెట్టారు" అని అన్నారు. సాంకేతిక విప్లవం తీసుకు వచ్చింది రాజీవ్ గాంధీ అని ఆయన గుర్తు చేశారు. "ఐటీ రంగంలోనే కాదు, టెలికాం రంగంలోనే సమూల మార్పులు తెచ్చి మారుమూల పల్లెలకు చేర్చారు. దేశంలో యువకులకు రాజీవ్ ఒక స్ఫూర్తినిచ్చారు. దేశ సమగ్రత కోసం, సమైక్యత కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం. ఆయన జయంతి సందర్భంగా దేశం కోసం ఆయన చేసిన సేవలను, ప్రాణత్యాగాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. వారి స్ఫూర్తితో మళ్లీ దేశ సమగ్రతను కాపాడేందుకు పునరంకితమవుదాం" అని తెలిపారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ గారిది అన్నారు.

# 7 వార్డ్ లో బొజ్జ హేమలత భర్త అకాల మరణం చెందినారు, వారి కుటుంబనికి, మనో ధైర్యం చెప్పి, వారికీ ఆర్థిక సహాయం



సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతాం న్యూస్

చేసి, మరియు అదే వార్డ్ లో %ాఖ%, బాబా గారి భార్య ఆరోగ్యం,బాగులేదు, అని తెలుసుకొని, పరామర్శించి,వారికి ఆర్థిక సహాయం చేసి,మరియు, జగటి అనిల్, గారు కాలు జారీ కింద పడడం వలన, వారిని పరామర్శించి, వారికీ ఆర్థిక సహాయం చేసిన,సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు,శనగాని రాంబాబు గౌడ్ గారు, మరియు, ఎల్గురి రవి గారు, సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు పిడమర్తి ఉపేందర్, గంగాధరి కృష్ణ, అక్తర్, బొజ్జ బాబు, వీరమళ్ళ రవి, సత్తి, మారయ్య, బుస్సు, గౌస్, శ్రీకాంత్, కాశి, బాబు, రాఖి,తదితరులు పాలుగోన్నారు.

# గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలివ్వాలి..పోటు రంగారావు సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి




సూర్యాపేట జిల్లా ఆగస్టు 20 నిజం చెపుతాం న్యూస్

చివ్వెంల మండలం కుడకుడ గ్రామం శివారు సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమి లెనిన్ నగర్ లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు శాశ్వత పట్టాలు ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు లెనిన్ నగర్ లో గుడిసెలు వేసుకున్న పేదలతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఇదే ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలేసుకొని జీవిస్తుంటే గత ప్రభుత్వంలోని నాయకులు,వారి కిరాయి మనుషులు అనేకసార్లు గుడిసెలు తీసివేసి పేదలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. మాజీ మంత్రి అక్రమ కేసులు పెట్టించిన భయపడకుండా వెనకడుగు వేయలేదు అన్నారు. మళ్ళీ అదే స్థలంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ప్రతివారికి పట్టా ఇవ్వాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ప్రజలు అందరూ నిలువ నీడలేని నిరుపేదలు,ఇంటికి కిరాయి కట్టలేక గుడిసెల్లోనే జీవనం గడుపుతూ కరెంటు,నీళ్లు,సరైన వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలిచ్చి అన్ని రకాల వసతులను ఇక్కడ జీవిస్తున్న ప్రజలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్,కమ్మకోట నాగేశ్వరావు, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,పార్టీ నాయకులు గులాం హుస్సేన్,మోహన్, శంకర్, శారద, బాజీ,జానయ్య,గౌరమ్మ, రాజేష్, బాలస్వామి,పద్మ, ఎల్లమ్మ, జయమ్మ,ప్రవీణ్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి...



రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి...

అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి.

అనంతగిరి,ఆగస్టు 20 (నిజం చెపుతాం న్యూస్)

భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జయంతి సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బాపూజీ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిలకమూడి శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, ఖానాపురం మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు మొగలాయకోట మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి మొగలాయి కోట గ్రామ శాఖ సింగిరెడ్డి కిరణ్ రెడ్డి గొండ్రియాల గ్రామ శాఖ గొట్టేముక్కల బాబురావు బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధరావత్ సైదులు గొండ్రియాల ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ ఏటుకూరి రమేష్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు సీనియర్ నాయకులు పాకనాటి రాఘవరెడ్డి మండల కార్యదర్శి గద్దె రామారావు, ఖానాపురం మాజీ సర్పంచ్ గింజపల్లి రఘు సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతు వెంకటేశ్వర్లు కత్రం జ్ఞానేంద్ర రెడ్డి , భూక్య నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో కృష్ణవేణి ,నక్షత్రలు రాణించడం పట్ల హర్షం..



విద్యార్థులకు కరాటే తో ఆరోగ్యం... రక్షణ

కరాటే కోచ్ లీడర్ బొంకూరి.. అరుణ

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 20 నిజం చెపుతాం

భువనగిరిలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు కృష్ణవేణి బ్రౌన్ మెడల్, డిజిఆర్ఎం పాఠశాలకు చెందిన 7 తరగతి విద్యార్థులు నక్షత్ర గోల్డ్ మెడల్ కష్టపడి కరాటే పోటీలో రాణించి మెడల్స్ సాధించడం అభినందనీయమని కరాటే కోచ్ లీడర్ బొంకురి అరుణ అన్నారు. వీరు మెడల్స్ సాధించడం పట్ల సుమన్ కరాటే సంస్థ అధ్యక్షుడు మాస్టర్ బూడిద సైదులు, తుంగతుర్తి హెచ్ ఎం ప్రవీణ్ కుమార్, మేధావులు వివిధ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దైనందిక జీవితంలో విద్యార్థులకు ,యువతకు కరాటే తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.

# ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి



సూర్యాపేట జిల్లా ఆగస్టు 20 నిజం చెపుతా%శీ% న్యూస్

ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర ఏడో మహాసభలు ఈనెల 31 సెప్టెంబర్ 1 2 తేదీలలో హైదరాబాదులో జరగనున్నాయని వీటికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూనూతనకల్ మండల కేంద్రం లోని చిల్పకుంట్ల గ్రామంలో కడపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత జిల్లా కమిటీ సభ్యరాలు కూసు జయసుధ లు పాల్గొని మాట్లాడుతూ నేడు స్త్రీల వైద్యం విద్య ఉద్యోగ వివాహ జీవన విషయాలపై పితృస్వామ్య ఆధిపత్య బంధనాలకు ముందుకు తెస్తున్న నరేంద్ర మోడీ కార్పొరేటర్ కర్ణ మనువాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈరోజు మహిళలను ఒక వాడకపు వస్తు లెక్కనే చూస్తున్నారని వారు అన్నారు. రాజ్యాంగం జాతి వివక్షత లేకుండా ఇచ్చిన హక్కుల ఆధారంగానే స్త్రీలు పోరాడి దురాచార సాంప్రదాయాలకు వ్యతిరేకంగా కొన్ని హక్కులను సాధించుకున్నారు. సాధించుకున్న హక్కుల చట్టాలను ఈరోజు నల్ల చట్టాల పేరుతో నరేంద్ర మోడీ ప్రభుత్వం మారుస్తూ ఉంది. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ ఇవ్వకుండా బస్సు ఫ్రీ ఇలాంటి కార్యక్రమాలు పెట్టి మహిళలని చిన్నచూపుగా చూసేటట్టు చేస్తున్నారని వారన్నారు. రాజ్యాంగ హక్కులని కాలరాస్తూ మహిళలను కించపరిచే విధానాలను వ్యతిరేకించాలని మహిళల అభివృద్ధి కోసం ఈనెల హైదరాబాదులో జరిగే రాష్ట్ర మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మున్న సుగుణమ్మ,మున్న ఎంకమ్మ, జటంగి లింగమ్మ,ఉప్పునుతుల రామ తార,మున్న సోమమ్మ,కుసు వెంకటమ్మ, చౌనమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారులి .

# నేడు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తుంగతుర్తి కి రాక

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 20 నిజం చెపుతాం

త్రిపుర గవర్నర్ బిజెపి జాతీయ నాయకులు నల్లు ఇంద్ర సేనారెడ్డి తన స్వగ్రామైన తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి బుధవారం వస్తున్న సందర్భంగా తుంగతుర్తి సిరి ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరగనున్నట్లు ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అగ్ర నాయకులు పాల్గొంటారని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు ఒక ప్రకటన తెలిపారు సకాలంలో బిజెపి అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# చిలుకూరు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదానం



అన్నదానం పుణ్య కార్యం.

కోదాడ, ఆగస్టు 20 (నిజం చెపుతాం)

కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరు మండలం చిలుకూరు నేషనల్ హైవే 167 రహదారిపై కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని కొండాపురం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ యరమాది లక్ష్మీనరసయ్య నాగమణి దంపతులు , గరినే బాబురావు దంపతులు ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చిలుకూరు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, అదేవిధంగా సామాజిక కార్యక్రమాలకు దేవాలయాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారన్నారు. ఆలయ ధర్మకర్త రజనీకాంత్ శర్మ ఆంజనేయ స్వామికి తెల్లవారుజామున అభిషేకాలు ఆకు పూజ ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు ,స్వామివారి కి ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దాత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొడారి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య, డైరెక్టర్ భద్రయ్య, కట్టెకోల చంద్రయ్య, పొందూరి రమేష్ ,లక్ష్మి ,రోజా భవాని ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు.



మాజీ జెడ్పిటిసి రాపోలు నర్సయ్య.

నేరేడు చర్ల 20 /8/2024 నిజం చెపుతాం న్యూస్:

దిర్శించర్ల లో మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకల్లో పూలదండలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు మొదల వెంకట సైదులు మాజీ జెడ్పిటిసి రాపోల్ నరసయ్య గారు ఐఎన్టియుసి అధ్యక్షులునన్నే ఫంగ శ్రీనివాస్ మార్కెట్ డైరెక్టర్ పడిగా పాటి సైదిరెడ్డి జొన్నలగడ్డ సైదులు గారు బుచ్చిబాబు రావణ బోయిన గురవయ్య నక్క శంబి రెడ్డి బుర్రి నర్సయ్య గోపాల్ రెడ్డిపోకల కార్ వినోద్ కొండ బుచ్చిబాబు మాతంగి లచ్చయ్య పాత కోటి పెద్ద లచ్చయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 20(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణ పూరం మండల కేంద్రనికి చెందిన బచ్చనగొని పెద్దమ్మ,అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి వారి కుటుంబానికి 5,000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు,ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ చేతుల మీదుగా అందచేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పల రాజయ్య,అందే యాదయ్య, ఉప్పరగొని యాదయ్య,చిలుకూరి శ్రీను, దూసరి వెంకటేష్ గౌడ్,బద్దుల యాదగిరి,ఉప్పల నాగరాజు, అంతటి స్వామి,బాకారం గణేష్,బల్గూరి శివ,మారగోని శంకర్,బద్దుల మురళి,చేర్క లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీతో సంబరాలు చేసుకుంటున్న రైతులు

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్నారాయణపురం ఆగస్టు20 (నిజంచెపుతాం):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు,2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగినందున, తెలంగాణ రైతులంతా సంబరాలు చేసుకుంటు న్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమేనని తెలియజేస్తూ,అందరికీ సకాలంలో రుణాలు మాఫీలు జరిగాయని,చిన్నచిన్న సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు స్పందించి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. ప్రతిపక్షాలు కావాలనీ రాధాంతం చేయటం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం లో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 20(నిజం చెపుతాం):నవ భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి నారాయణపురం లోని స్థానిక చౌరస్తాలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ,భారత దేశ అభివృద్ధికి పేదరిక నిర్మూలనకు చేసిన కార్యక్రమాలను కొనియాడారు.కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మండుగుల బాలకృష్ణ,మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు,చిలివేరు శంకర్,అంతటి స్వామి,రతిపెల్లి యాదయ్య,చిలుకూరి శ్రీను,ఫిషరీష్,రాధా రమేష్,యూసుఫ్,రేవనాపల్లి గోపాల్,ఎండి యూసుఫ్,ముఖ్య కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 19 (నిజం చెపుతాం):
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బచ్చనగోని పెద్దమ్మ,అనారోగ్యం తో మృతి చెందారు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్,ప్రముఖ వ్యాపారవేత్త రాపర్తి సురేష్ కుమార్ గౌడ్,వారి కుటుంబానికి తక్షణ సాయంగా 5,000/- ఐదు వేల రూపాయలుఅందచేశారు.ఈ కార్యక్రమంలో రాసాల వెంకటేష్, తెలంగాణా బిక్షం, ఉప్పల ఆంజనేయులు,బొమ్మగోని రమేష్ గౌడ్,చిలివేరు బుగ్గరాములు,బొమ్మని రఘు గౌడ్,చిలివేరు శంకర్,వడ్డేపల్లి రాములు,పేరే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి సుస్థిరపాలన, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీదే-లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20 (నిజం చెపుతాం)
భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అందరం కలిసి పర్యావరణాన్ని రక్షించాలి-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20 (నిజం చెపుతాం)
నేను నా మిర్యాలగూడలి కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కీర్తి రైస్ మిల్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు అసోసియేషన్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మార్పులకు, కాలుష్య నియంత్రణ కు ముందుగానే అడ్డుకట్ట వేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించుకున్నాం.. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 వేల మొక్కలను నాటుతామని ముందుకు వచ్చారు .. అందులో భాగంగా ప్రతీ రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటడం జరుగుతుంది .. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత , వర్గ, పార్టీ విబేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి మొక్కలు నాటి భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని కాలుష్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు %దీూ=% బ్రదర్స్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు - మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



మిర్యాలగూడ పడుతుంది ఆగస్టు 20 (నిజం చెపుతాం)
మిర్యాలగూడలో రాజీవ్ చౌక్ వద్ద భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, పయిడిమర్రి నరసింహారావు, మెరుగు రోశయ్య, అవుల బక్క రెడ్డి, ఎండి ఖాదర్ పాల్గొన్నారు. పట్టణ కౌన్సిలర్లు సలీం, గోవింద్ రెడ్డి, సైదిరెడ్డి, పొదిల వెంకన్న యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, అజయ్, టి ఎన్ బి ఫౌండేషన్ సభ్యులు సహా పలువురు ప్రముఖులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు.

## మిర్యాలగూడలో రైతు నేస్తం కార్యక్రమంలో చీడపీడలపై అవగాహన



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20 (నిజం చెపుతాం)
మిర్యాలగూడ రైతు వేదికలో ఈరోజు జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో చీడపీడలు, వరి పంటపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిఏడిఏ నాగమణి, లిలికిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, లిలిమిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులులి పాల్గొన్నారు.రైతులకు చీడపీడల నియంత్రణ, సత్వర చర్యలు, మరియు వరి పంటపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు, రైతులు లిచంద్రశేఖర్ రెడ్డి, లిలిసుధాకర్, లిలివెంకటేశ్వర్లు, లిలిఆశీర్వాదం, లిలివెంకటరెడ్డిలి మరియు వ్యవసాయ అధికారులు పాల్గొని, తమ సూచనలు పంచుకున్నారు.

# ఉత్తమ ఎస్‌హెచ్‌ఓ అవార్డు పొందిన ఇరుగు రవికుమార్ కు కాంగ్రెస్ నాయకుల సన్మానం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20 (నిజం చెపుతాం)
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వాడపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇరుగు రవికుమార్ గారు ఉత్తమ ఎస్‌హెచ్‌ఓ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును గౌరవనీయ నల్లగొండ జిల్లా ఎస్పీ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గాలం వెంకన్న, బెజ్జం సాయి, దుర్గా ప్రసాద్ మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ వారు రవికుమార్ ని ఘనంగా సత్కరించారు.

## ఘణంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు!



మునుగోడు ఆగస్టు 20 (నిజం చెబుతాం): మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ / రాజీవ్ గాంధీ గారి 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, చీకటిమామిడి మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు, సోలిపురం మాజీ సర్పంచ్ నకరకంటి యాదయ్య, ఊకోండి మాజీ సర్పంచ్ నడింపల్లి యాదగిరి, రతిపల్లి మాజీ సర్పంచ్ మదగొని రాజేష్ గౌడ్, దోటి నారాయణ, కుంభం చెన్నారెడ్డి, మేడి యాదయ్య, ఆరేళ్ల సైదులు, మల్లయ్య, బోళ్ళం మహేష్ యాదవ్, వెంకన్న, పల్లెబోయిన సైదులు, జంగిలి నాగరాజు యాదవ్, ముంత హేమంత్ తదితరులు పాల్గొన్నారు...

## కేకేసి రాష్ట్ర వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ పర్యటన



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20 (నిజం చెపుతాం)
మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం డివిజన్ కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, యువజన కార్యదర్శి కొర్ర పిడత సురేష్ యాదవ్, మిర్యాలగూడ యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చిలకల మురళి యాదవ్, గౌరవ సలహాదారు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, కెపి రాజు యాదవ్, చింతల చెరువు లింగయ్య యాదవ్, గంగుల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు ప్రాంతీయ మరియు సామాజిక సమస్యలు చర్చించబడ్డాయి. గంగుల అంజలి యాదవ్ గారి పర్యటన స్థానిక నాయకత్వంతో అనుబంధాలను మరింత బలపరచడానికి మరియు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలకు మరింత పునరుజ్జీవనాన్ని తీసుకురావడానికి కృషి చేసింది.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ్మా మనుమడు మోక్షిత్



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 20 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ్మా మనుమడు మోక్షిత్, మొదటి జన్మదిన వేడుకలు పెద్ద అంబర్పేట్ లోని తార ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20(నిజం చెపుతాం).
మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మిర్యాలగూడ విద్యుత్ శాఖ అధికారులతో స్థానిక లిశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రతి గ్రామాలు, పట్టణంలోని వార్డులు విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని అదేవిధంగా విద్యుత్ స్తంభాలు గాని, లో వోల్టేజ్ ఉన్న దగ్గర ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో కరెంట్ షాక్ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా రైతులకు 24 గంటలు విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ రీతిగా ప్రతి ఒక్క అధికారులు సిబ్బంది పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ, ఏ డి ఈ లు, ఏఈ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద వ్యాపారుల దుకాణాల షెడ్డులు కూల్చివేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని..



వెంటనే విచారించి నష్టపోయిన బాధితులకు సరైన న్యాయం చేయాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 20(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి సమీపంలోని నిరుపేదలు వ్యాపార దుకాణాల షెడ్డులు గుర్తు తెలియని వారు దౌర్జన్యం చేసి జెసిబితో కూల్చివేసిన కారణంగా లక్షల రూపాయల నష్టం జరిగినది దీనిపై విచారించి నేరస్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం రోజు బాధితులతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకత్వం అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. కుమ్మరి కులస్తులు బొమ్మాయిపల్లి మరియు అనంతారం నిరుపేదలు బీసీ బలహీన వర్గాల వారు కూలి పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. గత 20 సంవత్సరాలుగా భువనగిరిలో గల ఎల్లమ్మ గుడి దేవాలయం తెలంగాణలోని వివిధ ప్రాంతాల వారు భక్తులు వందల సంఖ్యలో మొక్కులు తీర్చుకుంటారు దేవాలయం చుట్టూ ప్రైవేట్ వ్యక్తులు ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారు. నిరుపేదలు దేవాలయానికి దూరంగా ఫారెస్ట్ గోడ ప్రక్కన ఆనుకొని షెడ్డులు వేసుకున్నారు 20 సంవత్సరాలు గడిచినవి కుమ్మరి వారు కుండలు గురు గులు దీపంతులు విక్రయించుకుంటున్నారు ఈ వృత్తిలో 14 కుటుంబాల వారు ఉన్నారు. మేకలు కోళ్లు విక్రయించేవారు అలాగే దళితులు డప్పులు కొట్టి బ్రతికేవారు వీరందరి షెడ్డులు ఆగస్టు 12వ తేదీన 2024 సోమవారం రోజున ఉదయం 5 గంటల సమీపంలో గుర్తుతెలియని వారు పలు వాహనాలతో జెసిపిని తీసుకువచ్చి గోడ ప్రక్కన దుకాణాల సముదాయాన్ని ధ్వంసం చేసినారు ఈనాటి వరకు ఈ విషయంలో సంబంధిత అధికారులకు స్థానిక పోలీస్ స్టేషన్ మరియు ఆర్డీవో గారికి సమర్పించిన స్పందన లేదు ఇప్పటికీ ఇట్టి ధ్వంసం చేసిన వ్యక్తులు ఎవరు ఎందుకు ఇలా వ్యవహరించారు కనీసం ముందు హెచ్చరిక కూడా చేయలేదు. ఇట్టి దేవాలయం పరిధిలోని పలు సమస్యలు ఉన్నవి భక్తులకు ఇబ్బందులు జరుగుతున్న వాటిని పట్టించుకోకుండా నిరుపేదల దుకాణాలు ఎందుకు ధ్వంసం చేసినారో అర్థం కావడం లేదు ఇట్టి స్థలం ఎవరి సొంతం కూడా కాదు విచారించి గుర్తు తెలియని వారు ఎవరు ఎన్ని వాహనాలపై వచ్చారు జెసిబి ఎవరిది ఇప్పటివరకు విచారించలేదు పోలీస్ వారు చర్యలు తీసుకోవడానికి విచారించడానికి ముందుకు రావడం లేదు వాస్తవాలు బయట పెట్టగలరని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సిపిఐపట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, బాధితులు బాల్ సత్తి, అంజమ్మ, సుగుణమ్మ, మరికొండ సత్యమ్మ, చిన్నగారి గౌరమ్మ, చిన్నగారి పెద్ద లక్ష్మమ్మ, చిన్నగారి చిన్న లక్ష్మమ్మ, తాడూరు ఎట్టమ్మ, దొమ్మటి విజయ, చిన్నగారి నాగమణి, మరికొండ లింగమ్మ, అంజయ్య బండిరాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వాలా గురించి అవగాహన సదస్సు



నాంపల్లి,ఆగస్టు 20(నిజం చెపుతాం):నాంపల్లి వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో మల్లపురాజుపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాంపల్లి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్,ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజలకి విష జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరి%శీ%చారు.ఈ కార్యక్రమంలో పసునూరు పల్లె దవఖాన వైద్యులు డాక్టర్ దువ్వ నవీన్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మారెడ్డి,ఏఎన్ఎం పార్వతి,ఆశా వర్కర్లు అంజమ్మ,రజిత,అరుణ,చెన్నమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్బయ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి..పటేల్ వంశీ రెడ్డి



ఆలేరు ఆగస్టు 20 (నిజం చెపుతాం)

నిర్భయ చట్టం వచ్చి 12 ఏళ్లు దాటుతున్న ఇ చట్టం ఇప్పటికీ పూర్తి స్థాయి లో అమలు కావడం లేదని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు.భారతదేశంలో వరుసగా జరుగుతున్న హత్యాచారాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భయ,పోక్సో చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బేటి బచావొ - బేటి పడావో అన్న నినాదం కానరావడం లేదని ఆరోపించారు.విద్య,ఉద్యోగ, స్వగృహం,రోడ్లపై మహిళలకు రక్షణ లేదని సూచించారు.డ్రగ్స్, గంజాయి, మద్యపానం,అసాంఘిక నీలి చిత్రాలు అరికట్టడానికి ఎలాంటి ప్రభావం లేకపోవడంతో ప్రభుత్వం విఫలమైందనీ,యువత ఉపాధి లేక వాటికి బానిసై ఇటువంటి అరాచకాలకు పాల్పడే అవకాశాలకు ఇదొక కారణంగా మిగిలింది.ఇటీవల కలకత్తా లో జరిగిన వైద్య విద్యార్థినిపై హత్యాచారం ఘటనపై సిబిఐ విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## మహబూబాద్ జిల్లా లో జరిగే పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి...బేజాడి కుమార్




ఆలేరు ఆగస్టు 20 (నిజం చెపుతాం)

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22, 23 తేదీలలో మహబూబాద్ జిల్లా లో జరిగే కామ్రేడ్ పగడాల వెంకన్న నగర్ లో రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.ఈ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించి,ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడారు.యువతరం నేడు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం యువతరం అధ్యయనం,చైతన్యం కావడం కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులను జరుపుతున్నామన్నారు.ప్రభుత్వాలు,పాలకులు యువతరాన్ని నిర్వీర్యం చేసే విధానాలను తీసుకువచ్చి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. యువతరం పెడదోరణిలోపడి మద్యపానం, మత్తుపానీయాలు, గంజాయి,డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల ఊబిలో పడి తమ జీవితాలను రోడ్డు పాలు చేసుకుంటున్నారన్నారు.రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగ సమస్యతో డిగ్రీలు, పీజీలు పొంది ఉన్న నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు.ఒకపక్క రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విష జ్వరాలు డెంగ్యూ,మలేరియా ,టైఫాయిడ్ తదితర వైరల్ జ్వరాలతో గ్రామాలకు గ్రామాలు మూలుగుతున్నాయన్నారు. .దేశ సంపదను కాపాడుకోవడం కోసం యువత చైతన్యవంతంతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగానే ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జరుపుతు న్నామన్నారు.ఈ శిక్షణ తరగతులకు యువతీ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్యార మహేందర్ , నమిలే ఎల్లయ్య, సుంచు ఆంజనేయులు, గ్యార నరసింహులు, సుంచు రాములు, గ్యార మాతయ్య, వంగపల్లి యాదగిరి,బీబీనగరం ఐలయ్య,బిక్షపతి ,నరేందర్, పోశయ్య పాల్గొన్నారు.

## ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ఆలేరు ఆగస్టు 20 (నిజం చెపుతాం)

భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఏ.ఎజాజ్,ఒకటో వాడు కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాసరెడ్డి,ఎక్స్ ఎంపీపీ గంధ మల్ల అశోక్,ఎగిడి శ్రీశైలం,నీలం పద్మా వెంకటస్వామి,బీజని భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు దీప,సముద్రాల సత్యం,వల్లెప ఉప్పలయ్య,పోరెల్ల సతీష్,మన్యం సంతోష్,ఆలేటి అనిల్,కాసుల భాస్కర్,రాపోలి విక్రం,కర్రె అజయ్,కొనె మల్లేష్,రాజశేఖర్,సుధాకర్,ప్రకాష్,ఆలేటి పాండు,తాళ్లపల్లి మహేష్,రాపోలు ప్రకాష్,బ సుంకరి విక్రమ్,నాగరాజు,చింతల సాయిబాబా,బంజారం రవి,తుంగ కుమార్,చిలుకు యూత్ అధ్యక్షుడు ఉట్కూర్ సురేష్ కిష్టయ్య,కంతి నాగరాజు,సిద్దులు కురుమ మొదలగు వారు పాల్గొన్నారు.

## రుణమాఫీతో సంబరాలు చేసుకుంటున్న రైతులు



కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు20: (నిజం చెబుతాం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు,2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగినందున,తెలంగాణ రైతులంతా సంబరాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమేనని తెలియజేస్తూ,అందరికీ సకాలంలో రుణాలు మాఫీలు జరిగాయని,చిన్నచిన్న సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు స్పందించి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. ప్రతిపక్షాలు కావాలనీ రాధాంతం చేయటం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 20(నిజం చెపుతాం) హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్,సీనియర్ జర్నలిస్ట్ చిన్నబత్తిని మత్యాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హైదరాబాద్లోని మెట్టుగూడ పరిధిలో గల ఆంథోని చర్చి దగ్గర బాటసారులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా చైర్మన్ మత్యాస్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు ఆర్థిక సహాయం చేస్తున్నామని,ఒంటరి మహిళకు కుట్టుమిషిన్ పంపిణి,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.వారితో పాటు సొసైటీ సభ్యులు చిన్న బత్తిని ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## వయ్యారిభామ సమస్యాత్మకమైన కలుపు..ప్రధాన శాస్త్రవేత్త శ్రీదేవి



రాజాపేట,ఆగస్టు 20 (నిజంచెపుతాం)

వయ్యారి భామ సమస్యా త్మకమైన కలుపు మొక్క అని వాటిని నివారించకపోతే ప్రజలు, రైతులు అనారోగ్య బారిన పడతారని జాతీయ పరిశోధన సంస్థ హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ బి. శ్రీదేవి అన్నారు. మంగళవారం రాజాపేట క్లస్టర్ రైతు వేదిక వద్ద సమీప ప్రాంతాలలో వయ్యారి భామను నివారించే పద్ధతిని వ్యవసాయ శాఖ అధికారులు ఎం. అపర్ణ, అంజయ్య, ప్రిణీత, వినీత ల సహకారంతో రైతులకు వివరిస్తూ అవగాహన కల్పించారు. వయ్యారిభామ చాలా సమస్యాత్మకమైన కలుపని, పార్థినిన్ అనే రసాయన0 ఉన్నందున చర్మ సంబంధ వ్యాధులు ఇతర అనారోగ్యాలు కలగజేస్తాయన్నారు. పూతదశకు రాకముందే తొలగించాలని దీనిని నివారించవచ్చు నని వివరించారు. ఏక వార్షిక సమస్యాత్మక మొక్క ఒక్కొక్క మొక్క నుండి 5వేల నుండి 25 వేల విత్తనాలు వస్తాయని మొలిచి పెద్దదై బంజర భూముల నుండి పంట పొలాల వరకు వేగంగా విస్తరిస్తాయని అన్నారు. పూతకు ముందే నిర్మూలిస్తే చాలా రకాల ఉపయోగం ఉండడంతో పాటు రైతుకు ఎరువుగా మారనుందని అన్నారు. వయ్యారీ భామతో సారవంతమైన కంపోస్ట్ తయారీ చేయవచ్చునని వివరించారు. పశువులపెంట కొంచెం యూరియా కంపోస్టు పిట్టులో వేసి మూడు నెలల తర్వాత ఏదైనా ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కురారం, బొందుగుల, పారుపల్లి, జాల, పాముకుంట, రాజాపేట స్థానిక రైతులు, ఆర్థిక శాస్త్రవేత్త పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి



రాజీవ్ గాంధీ ఆశయాలు సాదించాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 20(నిజం చెపుతాం)

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను భువనగిరిలో కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ మిస్టర్ క్లీన్ ప్రధానిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు.పారిశ్రామిక విప్లవాన్ని తీసుకొచ్చి కంప్యూటర్ను పరిచయం చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. టీపీసీసీ ఎసి డిపార్ట్ మెంట్ కన్వీనర్ పులిగిల్లా బాలయ్య,కాంగ్రెస్ మం డల ఉపాధ్యక్షులు చుక్క స్వామి,గుమ్మడేల్లి రమేష్,మండల కార్యదర్శి బొల్లెపల్లి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షు లు శానుర్ బాబా,బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్,గ్రామశాక అధ్యక్షులు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్,చిన్నం శ్రీనివాస్,పిట్టల వెంకటేష్,వెంకటేష్ ఉడుత కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ ఆరు డైరెక్టర్ల స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

వచ్చే నెల 4న,నామినేషన్లు , 13న ఎన్నికలు

ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి

యాదగిరిగుట్ట,ఆగస్టు 20(నిజం చెపుతాం)

మదర్ డైరీలో భారీగా ఖాళీ అయిన ఆరు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. మంగళవారం ఎన్నికల అధికారి వెంకటరెడ్డి ప్రకటనలో వివరాలు తెలిపారు. గత ఏడాది 9వ నెలలో ఖాళీ అయిన మూడు స్థానాలకు అదేవిధంగా ఈ ఏడాది తొమ్మిదో నెలలో ఖాళీ అయ్యే మూడు స్థానాలకు మొత్తం ఆరు స్థానాల డైరెక్టర్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత వివరాలను ఆయా సొసైటీలకు పంపినట్లు చెప్పారు 10,000 రూపాయల నామినేషన్ ఫీజు చెల్లించి నామినేషన్ దాఖలు చేయవచ్చునని ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు వచ్చే నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు మదర్ డైరీ కార్యాలయంలో నామినేషన్ల పత్రాలు ఉచితంగా అందజేయబడుతున్నాయని చెప్పారు. వచ్చే నెల 4వ, తేదీన నామినేషన్ల స్వీకరణ, 5వ, తేదీన నామినేషన్ల పరిశీలన అదే తేదీన చెల్లుబాటు అయిన నామినేషన్ల జాబితా 6వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు సాయంత్రం పోటీల అభ్యర్థుల జాబితా గుర్తుల కేటాయింపు జరుగుతుందని ఏకగ్రీవమైతే డైరెక్టర్ల వివరాలు ప్రకటించబడతాయని ఎన్నికలు అనివార్యమైతేపోటీ అభ్యర్థుల గుర్తులను కేటాయించి 13వ, తేదీ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అదే రోజు సాయంత్రం లెక్కింపు, మరుసటి రోజు 14వ, తేదీ గెలుపొందిన ఆరుగురు డైరెక్టర్లు పదవిలో ఉన్న తొమ్మిది మందితో కలిపి 15 మంది డైరెక్టర్లలో ఒకరిని చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## విష జ్వరాల్ని నిర్మూలిద్దాం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, ఆగస్టు 20( నిజంచెపుతాం)

దోమలను నివారిద్దాం ఆరోగ్యాన్ని పెంచుకుందామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం రోజు ఓ ప్రకటనలో తెలిపారు.ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ ఉంచడం తోనే దోమలు పుట్టుక జరుగుతుందని,ఇవి మనుషులకు కుట్టడాం వల్లే రోగాలు పుడుతాయన్నారు. నీటి నిల్వ లేకుండా చేసి. దోమలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు.కాచి వడపోసిన నీరు,వేడి వేడిఆహారంతీసుకోవాలన్నారు.బయటి ఆహారం విషమని ఇంటిలో ఆహారం అమృతమన్నారు. గర్భిణులు, పిల్లలు,వృద్ధులు, తీవ్రమైన వ్యాధులు వున్న వారు అత్యంత జాగ్రత్తగా వుండాలన్నారు.జ్వర లక్షణాలు కనిపిస్తే సొంత వైద్యం కాకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అందుకే విషపూరిత జ్వరాల్ని నిర్మూలిద్దామని బీర్ల ఐలయ్య తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాదం పుల్లమ్మ కళావేదిక ప్రారంభం



నేరేడుచర్ల 20 (నిజం చెపుతాం న్యూస్)

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవి విరమణ పొందిన అధ్యాపకులు సాదం ఆదినారాయణ సతీమణి సాధం పుల్లమ్మ స్మారక జ్ఞాపకార్థం నిర్మించిన కళావేదికను మంగళవారం ప్రారంభించారు, ఆదినారాయణ కుమారులు సాదంకోటేశ్వరరావు, సాదం శ్రీనివాసరావు లు ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వగా ఈ కళావేదికను నిర్మించారు, ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాలయాల్లో వసతులు ముఖ్యం కాదని మెరుగైన విద్యను అభ్యసించడమే ప్రధానమన్నారు, ఆంగ్ల భాషతో పాటు తమకు ఇష్టమైన సబ్జెక్టును అభ్యసించి పట్టు సాధించాలన్నారు, అనంతరం దాతలను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు సాదం శ్రీనివాసరావు, సాదం ఉష, విజయ కుమారి ,శైలజ, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, కోదాడ ఇన్ చార్జి ప్రిన్సిపల్ లక్ష్మయ్య, కళాశాల సిబ్బంది మద్దిమడుగు సైదులు, ప్రణతి , కేఎల్ నరసింహ, కర్నాటి శ్రీనివాస్, వనపర్తి శ్రీనివాస్, జానకిరామ్ రెడ్డి, హెూంగార్డ్ నటరాజ్, నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం...




నేరేడుచర్ల 20(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల పరిధిలోని జగన్నా తండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ మరియు పెన్సిల్ పంపిణీ కార్యక్రమం

లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ ఈ లయన్స్ క్లబ్ అనేది సమాజ సేవ చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో స్వచ్ఛంద సంస్థగా మంచి గుర్తింపు తెచ్చుకుంది దివ్యాంగులకు నిరుపేదలకు ఆర్థిక సాయం కూడా అందించడం జరుగుతుంది ఈరోజు ప్రాథమిక పాఠశాలలోని జగన్న తండా విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సు మరియు పెన్సిల్స్ పంపిణీ చేయనైనది ఇట్టి నోట్ బుక్స్ ఉపయోగించుకొని ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను గుండ్రముగా రాయడం అదేవిధంగా ఇంగ్లీష్ పదాలను మంచిగా రాసుకుని నేర్చుకోవాలని కోరనైనది

ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి

గుండ్రెడ్డి సైదిరెడ్డి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జమీల గారు ఆ గ్రామ పంచాయతీ సెక్రెటరీ అరుణశ్రీ అంగన్వాడీ టీచర్ శ్రీమతి శాంతి గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

## కార్మికుల వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై పోరాట సైరన్ మోగిద్దాం...



సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతాం న్యూస్

మేకల శ్రీనివాసరావు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పిలుపు

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ . ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలను సవరించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే దాటవేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఆరోపించారు ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 4. కోడలు తీసుకువచ్చిందని ఆయన ఘాటుగా విమర్శించారు మంగళవారం సూర్యాపేట జిల్లా ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సమావేశం సూర్యాపేటలోని ఏఐటీయూసీ కార్యాలయం కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4. కోడలు అమలు చేస్తామని ప్రకటించడం ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వత్తాసు పలకడమేనని ఆయన ఆరోపించారు ప్రభుత్వ అనేక సంవత్సరాలుగాపాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులకు చెల్లింస్తూన ?3,000 వేతనాన్ని 10,000 కు పెంచాలని రెండవ ఏఎన్ఎం లను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఆశా అంగన్వాడీల శ్రమదోపిడికి గురి అవుతున్నారని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల గారడితో మురిపిస్తున్నాడు ఇలాంటి మాటల గారడి చేసే ముఖ్యమంత్రులను ప్రజా కోర్టులో దోషులుగా నిలిపి ఇంటికి పంపించిన చరిత్రలు అనేకం ఉన్నాయని ఆయన అన్నారు కార్మికుల హక్కుల సాధనకై మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గౌరవ సలహాదారులు శ్యామల అశోక్ ఉపాధ్యక్షులు ఎస్కె లతీఫ్ ఎం శ్యాంసుందర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోతు రాజారాం సహాయ కార్యదర్శులు టి.సుధాకర్ రెడ్డి .జివి రాజు కోశాధికారి సారెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెన్ పహాడ్ వ్యవసాయ అధికారికి ఫర్టిలైజర్ విత్తనాల యజమానులు రైతులు ఘన స్వాగతం



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 20 నిజం చెప్పుతాం:

మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా విచ్చేసిన భానోత్ అనిల్ కుమార్ ను మండల కేంద్రం లో రైతు వేదికలో రైతులు ఫర్టిలైజర్ అండ్ విత్తనాల డీలర్స్ యజమాన్యం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మీనారాయణ, జడ అభినవ్, బిట్టు హరీష్, ముదిగొండ సందీప్, గుండు లక్ష్మీనారాయణ, జానీ, భీమ్ పంగు ప్రవీణ్, సంతోష్, మహేష్, కనకయ్య, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఆంజనేయులు వివిధ గ్రామాల రైతు సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఎస్వి కళాశాల యాజమాన్యం




సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతా%శీ% న్యూస్

డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

సూర్యాపేట : 2021- 24 బ్యాచ్ డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వమని యాజమాన్యాన్ని కోరగా వేలాది రూపాయలు (30వేల నుండి 50వేల వరకు ) ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేయడంతో కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వాల్సిన రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అవి ప్రభుత్వం చెల్లించట్లేదని, విద్యార్థులు చెల్లిస్తేనే ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను గత 20 రోజులుగా యాజమాన్యం తిప్పుకుంటుందన్నారు. విద్యార్థులని కళాశాలలో జాయిన్ చేపించుకునేటప్పుడు కేవలం పరీక్ష ఫీజులు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని మాయమాటలు చెప్పి విద్యార్థులు జాయిన్ అయ్యాక ముక్కు పిండి ఫీజులు వసూలు చేయడం సరైనది కాదన్నారు. యాజమాన్యం సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో వివిధ ఎంట్రన్స్ పరీక్షలు రాసిన విద్యార్థులు కౌన్సిలింగ్ మరియు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒకవైపు ప్రభుత్వం,యూజీసీ,సర్టిఫికెట్స్ ఇవ్వని కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ యాజమాన్యం పెడచెవిన పెట్టడం సరైంది కాదన్నారు. పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులతో చెలగాటమాడుతున్న యాజమాన్య%శీ% పై చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. ధర్నాకు స్పందించిన యాజమాన్యం ఎలాంటి ఫీజులు తీసుకోకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్, కంపసాటి విష్ణు, కోడూరు భాస్కర్, భయ్యా మునేష్, పోతరాజు సంజయ్, మోదాల వినయ్, మట్టిపల్లి పవన్, జగదీష్, లోకేష్, ధరావత్ గంగోత్రి, గుండు విజయలక్ష్మి, రమ్య కుసుమ శ్రీ సునీత తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 20 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల0 లో వివిధ గ్రామాలలో పాఠశాలల్లో పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు సంధ్యాల వినోద్ మరియు నల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలం లోని టి ఎస్ ఎం ఎస్ అనాజీపురం, జెడ్పిహెచ్ఎస్ అనాజీపురం, మండల ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాల దోసపహాడ్, జెడ్ పి హెచ్ ఎస్ అన్నారం, యుపిఎస్ పొట్లపహాడ్, కేజీబీవీ పెనపహాడ్, మండల ప్రజా పరిషత్ సింగిరెడ్డి పాలెం , మొదలగు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు 2024-25 సంవత్సరం కు పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ%శీ% అందజేయడం జరిగింది...ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, మాస పత్రిక సంపాదక కమిటీ సభ్యులు తంగేళ్ల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు సాధించడం లో పి ఆర్ టి యు సంఘం ఎల్లప్పుడు చురుకుగా పనిచేస్తుంది అని, త్వరలో పి ఆర్ సి అమలు, పెండింగ్ డి ఏ ల మంజూరు, క్యాష్ లెస్ హెల్త్ కార్డ్స్. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్స్ చేపట్టడం కే జి బి వి ఉపాధ్యాయులకు ఆప్షనల్ హాలిడేస్ వర్తింపు, కేర్ టేకర్ ని ఏర్పాటు చేయడం మొదలగు సమస్యల సాధన కోసం రాష్ట్ర నాయకత్వం పని చేస్తుందని చెప్పారు ..ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, మామిడి వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యరగాని లింగయ్య, రాచూరి కృష్ణయ్య,,మండన్ కిరణ్, నయీమ్, సతీష్, సలీం పాల్గొన్నారు

## మిర్యాలగూడలో ఘరానా మోసం కేసులు చేజ్ చేసిన రూరల్ పోలీస్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 20 (నిజం చెపుతాం)

నిందితుడు : బందారపు నాగార్జున తండ్రి శ్రీరాములు, వయస్సు : 35సం,లు.కులం: కుమ్మరి,వృత్తి-కం-లారీ ఓనర్: డ్రైవరు, స్వంత ఊరు మాడ్గులపల్లి మండలం, ధర్మాపురం గ్రామము ప్రస్తుత నివాసం దుర్గానగర్, వెంకటాద్రిపాలెం, మిర్యాలగూడ మండలం.నిందితుడు బందారపు నాగార్జున గత ల.సం 5 క్రితం ఇండో స్టార్ ప్రైవేటు ఫైనాన్స్ లో తన పేరున లక్షల 13 రూపాయల లోను తీసుకొని టీఎస్ 05 యు సి 5577 (12 టైర్ లారీ ని (కొని కిరాయిలకు నడుపుకొనుచున్నాడు.

నెలకు ఇతను ఫైనాన్స్ 54,000/- రూపాయల కిస్తి కట్టుకుంటూ వస్తున్నాడు.

అయితే ఈ సం'. మే నెలలో బందారపు నాగార్జున కు ఒక ఫైనాన్స్ వారికి కిస్టీలు ఎగ్గొట్టడానికి గాను ఒక దురాలోచన చేసి, తన లారీ ని ఎక్కడైనా కనపడని చోట దాచిపెట్టి, నా లారీ దొంగతనానికి గురిఅయిందని నమ్మించి పోలీసు కేసు పెట్టుకుంటే, లారీ పై గల ఫైనాన్స్ మొత్తం రద్దు అయిపోతది. తరువాత లారీ ని వేరే వాళ్ళకు అమ్మేసి ఇంకో కొత్త లారీ కొనుక్కోవచ్చునని పథకం వేసుకొన్నాడు. అప్పుడే లారీ కి గల జి ఎస్.పి.ను తీసేసినాడు.తేదీ 22.05.2024 రోజు విశాఖపట్నం లో 10 లక్షల విలువ కలిగిన ఐరన్ (స్క్రాప్) 30 టన్నుల (సరకు ను లోడు చేసుకొని మహారాష్ట్ర లోని కొల్హాపూర్ లో వున్న జెకె స్టీల్స్ నకు డెలివరీ చేయుటకై బయలుదేరి మిర్యాలగూడ కు తేదీ 23.05. 2024రోజు వచ్చి దుర్గానగర్ లోని తన ఇంటి దగ్గరలో గల ఖాళీస్థలంలో రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఇంటికివెళ్ళినాడు :అంతకుముందు చేసిన అతని దురాలోచన ను అమలు చేయడానికి గాను తేదీ 24-05-25 మరియు 2024-05- రెండు రోజులు 2024 లారీని అక్కడే దుర్గానగర్ లో పెట్టుకొని, ఫైనాన్స్ వారిని మోసం చేసి వారికి కట్టవలిసిన కిస్తీలు ఎగ్గొట్టడానికి గాను లారీ ని ఎవరికి కనబడని చోట దాచిపెట్టేసి లారీ పార్కింగ్ పెట్టిన చోటు నుండి దొంగతనానికి గురైందని పోలీసు వారిని నమ్మించి ఎఫ్ ఐ ఆర్ చేయించుకోవాలని అనుకున్నాడు. ఇలా ఎఫ్ ఐ ఆర్ అయితే లారీ లో వున్న పది లక్షల విలువ కలిగిన ఐరన్ స్క్రాప్ సరకు కూడా ఐరన్ దిమ్మెలు కాబట్టి వాటిని బుక్ చేసిన వాళ్ళు మహారాష్ట్ర వాళ్ళకు కూడా నా లారీ దొంగతనానికి గురి అయినదని చెప్పి కేసు యొక్క ఎఫ్ఐఆర్ కాపీ వారికి ఇచ్చేసి లారీ లో ఉన్న స్క్రాప్ ఐరన్ దిమ్మెలను కొన్ని కొన్ని చొప్పున ఎవరికి తెలియకుండా నేను అప్పుడప్పుడు అమ్ముకోవచ్చునని పథకం వేసుకున్నాడు.

## పదిరోజుల్లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి



23, 24 తేదీల్లో నూతన “రెవెన్యూ” ముసాయిదాపై జిల్లాల్లో వర్క్ షాప్ లు.

సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతా%శీ% న్యూస్

ఎల్ఆర్ఎస్ పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్

భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, నూతన రెవెన్యూ చట్టం -2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శ్రీమతి శాంతి కుమారి మరియు జిల్లా కలెక్టర్లతో మంగళవారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదు రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే నిర్ణయాన్ని కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు.గత రాత్రి నుంచి గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినా వీలైనంత మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రిగారు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణ, సిపిఓ కిషన్, ఇరిగేషన్ ఇఇ శ్రీనివాస్,పి ఆర్ ఈఈ మాధవి,ఆదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి క్రుషి తోనే డ్రగ్స్ రహిత సమాజం....




సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతాం న్యూస్

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...

డ్రగ్స్ నిర్మూలన కోసం అన్ని శాఖలు ఒకటిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో నషాముక్తి భారత్ అభియాన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు అన్ని రకాల మాదకద్రయాలకు దూరంగా ఉండాలని, వాటిపై అందరికీ అవగాహన కల్పించాలని, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర్ కమిటీకి సూచించారు. డి ఆర్ డి ఓ, డి డబ్ల్యు ఓ వారి సంఘాల మిటింగులలో ఏజెండా ఐటమ్ గా ముందుగా చర్చించాలన్నారు. గ్రామ పంచాయతీలలో జరిగే గ్రామ సభలలో కూడా డ్రగ్స్ నిషేధంపై చర్చించాలని, యువతకు, పెద్దలకు అవగాహన కలిగేలా కార్యక్రమాల నిర్వహించాలని కలెక్టర్ సూచించారు .మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకతపై వ్యాసరచన,డిబేట్, పోటీలు నిర్వహించాలని డీఈవో, డి ఏ ఈ ఓ కు కలెక్టర్ తెలిపారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కలెక్టర్ డీఈఓ కి సూచించారు. పాఠశాలలకు వంద మీటర్ల లోపున ఎలాంటి పాన్ షాపుల లాంటి దుకాణాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో మరకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు డిఎస్పి రవి ఆదివోలు కోదాడ సూర్యనారాయణ హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు డిడబ్ల్యువో కే నరసింహారావు డైమండ్వెల్లం డిఈఓ అశోక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ డి ఏ ఈ ఓ బాలు నాయక్ సి సెక్షన్ సుబ్రహ్మణ్యం శ్రీనివాసరాజు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఎక్సైజ్ అధికారి శీలం మల్లయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ధూపహాడ్ లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

పెన్ పహాడ్ 20 /8/2024 నిజం చెపుతాం న్యూస్:

మండల పరిధి లో ధూపహాడ్ గ్రామంలో మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకల్లో పూలదండలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు, సూర్యాపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ అర్థికేశవులు అధ్యక్షతన రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో దేశంలో పేదరికం లేకుండా పోవాలని గాంధీ కుటుంబం 20 సూత్రాల పథకం ప్రవేశపెట్టిందన్నారు ప్రతి పేదవాడికి గూడు గుడ్డ బ్యాంకులలో లోన్లు ఏర్పాటు చేసి పేద ప్రజల కొరకు ప్రధాని రోజ్గార్ యోజన ఉపాధి హామీ పనులను ప్రవేశపెట్టింది రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు పెద్ద పోలు వెంకటేశ్వర్లు, సునీల్, దొంగరి సైదులు, వెంకన్న, వీరయ్య, ప్రేమయ్య, నవీను, శ్రీను, ఉపేందర్, సత్యం హుస్సేన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## కలకత్తాలో దారుణ హత్యకు గురైన జూనియర్ డాక్టర్ అభయ హంతకులను శిక్షించాలి

వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండు చేస్తూ మినీ ట్యాంక్ బండ్ వద్ద జూనియర్ డాక్టర్ ల మానవహారం, కొవ్వొత్తుల తో నివాళి

సూర్యాపేట ఆగస్టు 20 నిజం చెపుతా%శీ% న్యూస్

కలకత్తాలో జరిగిన జూనియర్ మహిళా డాక్టర్ అభయ దారుణ హత్య, అత్యాచారం పై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని పదిమంది వైద్య నిపుణులతో కమిటీ వేయడం హర్షణీయమని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు.

కలకత్తాలోని ఆర్జికర్ ఆసుపత్రి లో దారుణంగా అత్యాచారానికి గురై హత్య చేయబడిన జూనియర్ డాక్టర్ అభయకు నివాళులు అర్పిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రం లోని మినీ ట్యాంక్ బండ్ వద్ద జూనియర్ డాక్టర్ లు మానవహారం ఏర్పాటు చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు జూనియర్ డాక్టర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళా వైద్యులకు రక్షణ లేకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. డాక్టర్ పై అత్యాచారం , హత్య జరిగి పదిరోజులు అవుతున్నప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి స్పందన లేదని అన్నారు. అత్యాచారం చేసిన నిందితులను పట్టుకోలేదని, ఆర్జికర్ ఆసుపత్రి పై దాడిచేసి ఆధారాలు లేకుండా చేశారని వారు అన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టండి..



పెండింగ్ లో ఉన్న రోడ్డు మరమ్మత్తుల పనులను త్వరతగతిన పూర్తి చేయండి.

ఆదోని ఇంచార్జ సబ్ కలెక్టర్ ( స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (హెచ్. ఎన్. ఎన్.ఎస్) సి. విశ్వనాథ్ .

ఆదోనిఆగస్టు20 (నిజం చెబుతాం) రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ (ఇంచార్జ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (హెచ్. ఎన్. ఎన్.ఎస్) సి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సబ్ కలెక్టర్(ఇంచార్జ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (హెచ్. ఎన్. ఎన్.ఎస్) సి. విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమీక్షలు జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో రోడ్లపై ఉన్న గుంతలను యుద్ధ ప్రాతిపదన పూడ్చాలని ఆర్ అండ్ బి అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఆదోని పట్టణంలో పార్కింగ్ సమస్య ఎక్కువ ఉన్నందువలన వాటిపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని ముఖ్యంగా నో పార్కింగ్ ఏరియాలో పార్కింగ్ చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ఇరువైపులా తోపుడు బండ్లు విక్రయాలు జరిపేవారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురవడం వలన గ్రామాల్లో మలుపుల రోడ్డు దగ్గర ముళ్ళ చెట్లు పెరిగి వాహనదారులకు ఇబ్బందులు కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముళ్ళ చెట్లను తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలలో ఎక్కడైనా కట్టడాలు జరిగితే వాటిని గుర్తించి విచారణ చేసి తొలగించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ (ఇంచార్జ) ఆదేశించారు.లిఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, ఆర్టీవో నాగేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫిక్, డి ఎల్ పిఓ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప, పోలీసు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వ్యర్థాలను తొలగించండి మహాప్రభో..





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)20- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం ఒకటో వార్డు మాతృశ్రీ శ్రీలక్ష్మీకాంతమ్మ ఆశ్రమం ఎదురు వారం రోజుల నుంచి చెత్త వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని మంగళవారం స్థానికులు ఆరోపించారు. మున్సిపాలిటీ వారికి ఫిర్యాదులు చేసిన వ్యర్థాలు తొలగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## పశ్చిమబెంగాల్ ఘటనకు నిరసనగా పొన్నూరులో భారీ ర్యాలీ








నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)20- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పశ్చిమబెంగాల్ లోని ఆర్ జి కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసనగా ఐఎంఏ పిలుపుమేరకు మంగళవారం పొన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు, వైద్యశాలల డాక్టర్లు, సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు. ఘటనకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని, వుయ్ వాంట్ జస్టిస్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. స్థానిక అమెరికన్ హాస్పిటల్ నుంచి ర్యాలీ బయలుదేరి జిబిసి రోడ్డు అంబేద్కర్ సెంటర్ గాంధీ బొమ్మ సెంటర్ మీదగా తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఆనందరావుకు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందించారు. అనంతరం పట్టణ ప్రముఖ డాక్టర్లు మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, ఇటువంటి ఘటనలపై ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు.

## పూడి పోయిన శ్రీరంగపురం సాగునీటి కాలువ



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)20- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు మండల పరిధిలో ఉన్న శ్రీ రంగపురం సాగునీటి కాలువ పూడిపోయి దర్శనమిస్తుంది. కసుకర్రు, చింతలపూడి గ్రామాలలోని పంట భూములకు సాగునీరు అందించే ఛానల్ పూడి పోవటంతో శివారు భూముల రైతులు నీరందక ప్రతి ఏడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారిన నీటి కష్టాలు తీరటం లేదని కసుకర్రు గ్రామ రైతు వెంకటేశ్వర్లు మంగళవారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సమస్యను పరిష్కరించాలంటున్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా పొన్నూరు వీరాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)20- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రమణ స్వామి నాయుడు ఆదేశాలతో ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలోపొన్నూరు శ్రీకృష్ణదేవరాయల చిరు రంగ పవన్ సేవా సంఘం సహాయ సహకారంతో డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా వీరాంజనేయ స్వామి గుడిలో తమలపాక పూజా కార్యక్రమం చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్ర బాబు జనసేన పార్టీ నాయకులు రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు యన్నం నాయుడు, యలవర్తి వెంకటేశ్వరరావు, చిరు పవన్ సేవసంగం నాయకులు మాదాసు అప్పారావు , దాసరి వెంకటేశ్వర్లు, కనసాని కిషోర్, యలవర్తి సాయిరాం, తమ్మిర్చి సురేష్, కాకుమాను నాగ హను, మాయ వేముల నారాయణ, సాయినా సుధాకర్, కొల్లా కృష్ణ,యలవర్తి ప్రణి గరికపాటి దుర్గారావు, తోట నాగరాజు, విశ్వనాధుని సత్యనారాయణ, గరగా సత్తిబాబు, మాడగల శ్రీనివాసు , మాదాసు రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు రాధా రంగా అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## వసతిగృహాలలో తనిఖీలు నిర్వహించాలి

### అనుమతులు లేని వసతి, సంరక్షణ గృహాలు మూసివేయాలి



పార్వతీపురం, ఆగష్టు 20(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలోని అన్ని వసతిగృహాలు, చిన్నారుల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని, వసతులు,వాటికి అనుమతులు ఉన్నది, లేనిది పరిశీలించాలని, అనుమతులు లేని వాటిపై చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో గల అన్ని ప్రభుత్వ, ప్రయివేటు వసతిగృహాలు, చిన్నారుల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని, వాటిలో కల్పిస్తున్న వసతులు పరిశీలించాలన్నారు. ప్రైవేట్ వసతిగృహాలు తనిఖీ చేసి అనుమతులు పరిశీలించాలని, తనిఖీ లపై మండల వారీగా నివేదిక అందజేయాలని తెలిపారు. అనుమతులు లేకుండా ఎక్కడైనా వసతిగృహాలు, సంరక్షణకేంద్రాలు నిర్వహిస్తున్నట్లయితే వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అందులో గల పిల్లలను ప్రభుత్వ వసతిగృహాలకు తరలించాలన్నారు. అనుమతులు లేకుండా వసతిగృహాలు, సంకర్షణ కేంద్రాలు నిర్వహించేవారిపై కేసులునమోదు చేయాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, బిసి, సోషల్ వెల్ఫేర్ అధికారులు వెంటనే అన్ని హాస్టల్ లను తనిఖీలు చేసి రిపోర్టు అందజేయాలని తెలిపారు. వార్డెన్లు వసతిగృహంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వసతిగృహలలో నాణ్యతతో కూడిన, తాజా ఆహారాన్ని అందించాలని, అనుమతి లేకుండా బయటివారు అందించే ఆహారపదార్ధాలు స్వీకరించకూడదని జిల్లా కలెక్టరు తెలిపారు. ఎవరైనా వసతిగృహంలో బోజనం ఏర్పాటుకు సిద్దపడినట్లయిన, వసతిగృహంలోనే ఆహారపదార్ధాలను వండి వడ్డించేలా చర్యలు తీసుకోవాలని, ఆహారనాణ్యతను పరిశీలించినతరువాతే పంపిణీచేయాలని తెలిపారు. ప్రభుత్వ వసతిగృహాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విషపురుగులు సంచారం లేకుండా చర్యలుచేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి గయాజుద్దీన్, జిల్లా బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్.కృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలోని 21 డివిజన్ లో ప్రజా దర్బారు ఏర్పాటు : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి



నిజం చొప్పు అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 20

అనంతపురం నగరంలోని 21వ డివిజన్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు, మాజీ ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు టీ.డి. పి నాయకులు మున్నా నగర్ రమేష్,సాకే లక్ష్మీనారాయణ,నాగరాజు, జాంబవంతుడు,బి.కే.స్ నాగరాజు, సుదర్శన్, శ్రీదేవి, నిర్మలా , వలి, రుషివర్ధన్, వినోద్, రాము, నాగేంద్ర, సాకే వెంకటేష్, పవన్, శేఖర్, రాజేంద్ర, దస్తగిరి, అంజి, మోహన్ మరియు 21 డివిజన్ మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారి సమస్యలు ఎమ్మెల్యే దగ్గుపాటికి విన్నవించారు . ఎమ్మెల్యే దగ్గుపాటి సంబంధిత అధికారుల ద్వారా త్వరితగతిన సమస్యలను పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్న చెప్పారు.

## స్టార్ క్రికెటర్ల రాక అనంత జిల్లాకే గర్వకారణం : మంచో ఫెర్రర్




నిజం చెప్పు అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 20 స్టార్ క్రికెటర్లు అనంతపురం కి వస్తుండటం జిల్లాకే గర్వకారణమని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మోంచో ఫెర్రర్ తెలిపారు. స్థానిక ఆర్డిటి స్టేడియంలో సెప్టెంబర్ 5వ తేదీ నుండి 22 వరకు దిలీప్ ట్రోఫీ క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు. అందరి సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి క్రికెటర్లతో సెక్యూరిటీ ప్రాబ్లంతో రావడం లేదన్నారు. ఈ మ్యాచులు బీసీసీఐ పర్యవేక్షణ చేస్తుందన్నారు. అనంత క్రీడ గ్రామంలో ఒకే రోజు రెండు క్రికెట్ మ్యాచ్లు వేరువేరు గ్రౌండ్లలో నిర్వహిస్తామని చెప్పారు. ఇందుకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు జిల్లా నలుమూలల నుండి వస్తారని అంచనా వేస్తున్నారు.

## అధికారులపై తా టీపత్రి చంద్రశేఖర్ ఆగ్రహం







పెద్దారవీడు మండల సర్వసభ్య సమావేశానికి.%=.ఔ.ా%. అధికారులు హాజరు కాకపోవుట ఎర్రగొండపాలెం. %వీ. ా. ాా%. తాడిపత్రి చంద్రశేఖర్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దారవీడు మండలం సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి.% =.ఔ.ా%. నుంచి ఎవరు హాజరు కాలేదు. ఇలా సమావేశానికి హాజరు కాకపోతే ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలి.%వీ.ా.ాా%. అన్నారు దీంతో హాజరు కాకపోవడానికి కారణం ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడారు

## ఎంఈవో- 1ల బదిలీలు చేపట్టాలి

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు ఎంఈవో-1అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం లేఖ

పార్వతీపురం ఆగష్టు 20(నిజం చెపుతాం ప్రతినిధి) : మండల విద్యా శాఖాధికారులు -1 లకు జీరో సర్వీస్ తో బదిలీలు చేపట్టాలని కోరుతూ ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు మంగళవారం లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఎంఈఓ -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం ఒక ప్రకటన లో తెలిపారు. ఎంఈవో-1లకు దాదాపు ఏడేళ్లుగా బదిలీలు జరగలేదని, ఈ కారణంగా 2017 నుండి పని చేస్తున్న స్థానాల్లోనే చాలామంది ఎంఈవో లు పని చేస్తున్నారన్నారు. కావున బదిలీల కోసం ఎంఈవో 1 లు ఎదురు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉద్యోగుల బదిలీలకు అనుమతించిన దృష్ట్యా ఐదేళ్ళు ఒకే చోట పూర్తి చేసుకున్న ఎంఈవో 1 లకు బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ విద్యా శాఖా మంత్రికి తమ సంఘ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

## జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే బోనెల

ఆసుపత్రిలో సానిటేషన్ పనిపై అసంతృప్తి

ఆధునికీకరణ పనులు నిలిచిపోవడంపై ఆరా తీసిన ఎమ్మెల్యే

రిఫర్ కేసులు లేకుండా చూడాలని ఆదేశించిన ఎమ్మెల్యే

మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

పార్వతీపురం ఆగష్టు 20(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వైద్యులు సిబ్బంది హాజరు పరిస్థితిని పరిశీలించి ఆసుపత్రి మొత్తం పర్యటించి ఏ ఏ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. ఆసుపత్రికి వస్తున్న రోగులు వారికి అందుతున్న సేవలు వైద్యులు ఎంతమంది ఉన్నారు సిబ్బంది ఎంతమంది ఉన్నారు తదితర పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రిలో సానిటేషన్ పనిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యం రోగులు ఉండే ఆసుపత్రిలో పరిశుభ్రతకు అధిక ప్రాధన్యత ఇవ్వాలని సూచించారు. రక్తనిధి కేంద్రం, సిటీ స్కాన్, ఎక్రే, డయాలసిస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే ల్యాబ్ లను పరిశీలించి వాటి కాలపరిమితి రక్త సేకరణ తదితర అంశాలపై ఆరా తీశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో సేవలు పరిస్థితిపై రాజీలేదని ప్రభుత్వపరంగా అన్ని విధాల ప్రోత్సాహం ఉంటుందని అలాగే రోగులకు సేవలు అందించడంలో వైద్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రాఖీ పున్నమి సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళలు



నిజం న్యూస్ గొపల్పేట గోపాల్పేట మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గోపాల్పేట మాజీ సర్పంచ్ పద్మ బాలరాజు గారి ఇంట్లో మహిళా సోదరీమణులు అక్క చెల్లెలు రాఖీ కట్టి అన్నదమ్ముల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ బాలరాజు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు అందుకున్న శ్రీకాంత్ కు సన్మానం - పద్మ అనిల్ ముదిరాజ్



కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 20 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):తలకొండపల్లి మండల కేంద్రంలోని కల్వకుర్తి అసెంబ్లీ బీజేవైఎం ఆధ్వర్యంలో ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు అందుకున్న శ్రీకాంత్ కు సన్మానం చేశారు.తలకొండపల్లి ఎంపీడీఓ కార్యాలయం లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా పద్మ అనిల్ ముదిరాజ్ బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ ఆగస్టు 15జాతీయ దినోత్సవం పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఉత్తమ ఉద్యోగులకు అవార్డున అందించడం జరిగింది. దీనిలో భాగంగా తలకొండపల్లి మండలంలో ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ ఉత్తమ అవార్డు పొందడంతో తలకొండపల్లి మండలానికి పేరు తీసుకొచ్చినటువంటి శు భ సందర్భం,మండల ప్రజలు, అధికారులు,సంతోషం వ్యక్తం చేస్తున్నారు, మీసేవలు మరింత విస్తృతం చేసి మండలన్ని మరింత అభివృద్ధి చేయాలి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీవో రాఘవా , ఏ.ఈ విద్యాసాగర్ ,రాధాకృష్ణ,శివ,అధికారులు నాయకులు గణేష్ ముదిరాజ్, రాము, నందిష్,మహేష్,రాజశేఖర్, ఉదయ్, శ్రీనివాస్, కుమార్, పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 20 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి మండలం పరిధిలోని తర్నికల్ గ్రామ పంచాయతీకి చెందిన వర్కలా ఎల్లమ్మ భర్త పేరు వెంకటయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెల్సుకుని మృతురాలి భర్త వర్కల వెంకటయ్య కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఁ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, మండల మాజీ కో- ఆప్షన్స్ సభ్యులు రుక్మోద్దీన్, వెంకట రత్నం,పరుషారాములు,తిరుపతయ్య,కృష్ణ అర్జున్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు



కల్వకుర్తి కడ్తాల్ ఆగస్ట్ 20 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పండుగ వాతావరణం తలపించేలా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకోవడం జరిగింది.అదేవిధంగా రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా వారు పేదవారికి ఎన్నో సేవలు చేస్తున్నారని కొనియాడారు అనంతరం జేడిఎన్ యువసేన ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రులలో పేషెంట్స్ కు యువజన నాయకులు పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్, బొప్పిడి గోపాల్ ప్రియా రమేష్, ఉప సర్పంచ్లు రమణ శారద పాండు నాయక్, నాయకులు మంగళపల్లి నరసింహ, మండల నాయకులు బాలకృష్ణ కోట్యా నాయక్, భీమన్ చందు, చంద్రయ్య, వెంకటయ్య, శ్రీను నేనావత్, నరసింహ ,వినోద్, రాజు వెంకటేష్, ఇర్షాద్, కొప్పు కృష్ణ ,సిహెచ్ మహేష్, కంబాల రమేష్, కంబాలపల్లి అంజి, హెచ్ఆర్ మహేష్, పాండు, సిద్దిగారి సురేష్ , అంజి నాయక్ ,కాలే శ్రీను, కంబాలపల్లి శ్రీకాంత్, రాజశేఖర్ జైపాల్, సుభాష్, తుప్పురి శ్రీశైలం, ఒగ్గు రమేష్ , సాయి, రాములు, రాజు మణికంఠ, అంజి ప్రశాంత్ ,రాజేష్ ,మురళి, శివ స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెబ్బేరు సంతస్థలం ప్రజలకు దక్కాల్సిందే: అఖిలపక్ష ఐక్యవేదిక



(నిజాం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 పెబ్బేరు పట్టణం లోని సంత స్థలం ప్రజలకు దక్కాల్సిందే. బీరాలు పోయి జేజేతులా సంతను దూరం చేసిన రాజకీయ నాయకుల్లారా? మీదే బాధ్యత. రాజీ పడీ చేతులు పట్టుకుంటారో,గడ్డం పట్టుకుంటారో, వారికి స్థలానికి స్థలం ఇస్తారో ప్రజలకు అనవసరం. సంత స్థలం మాత్రం ప్రజలకు దక్కేలా చూడాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.స్వార్థ రాజకీయంతో ఓట్ల రాజకీయంలో సంతస్థలం ప్రజలకు దక్కకుండా పోతుంది. మొన్నటి వరకు నేను తెస్తాను, నేనే తెస్తా అంటూ బీరాలు పోయిన నాయకులు హైకోర్టు తీర్పు తర్వాత మౌనంగా ఉండి పోతే ఎలా? ప్రజలను తప్పుదోవ పట్టించిన నాయకులను ప్రజలు ప్రజా కోర్టులో నిలదీస్తారు. అఖిలపక్ష ఐక్యవేదిక సమాచార హక్కు చట్టంతో తీసుకున్న సాక్షాదారాలతో ఈరోజు ప్రజలకు మేలు చేకూరాలని ఈ ప్రెస్ మీట్ ద్వారా తెలియజేస్తుంది. అయితే ఎమ్మార్వో నుండి కలెక్టర్ వరకు, సెషన్ కోర్టు నుండి జిల్లా కోర్టు ఆ తర్వాత హైకోర్టు తీర్పు ద్వారా తెలుసుకున్నదేంటంటే ఇది కోర్టుల ద్వారా పరిష్కారమయ్యేది కాదని, ఆ సమయం దాటిపోయిందని. ఒకవేళ సుప్రీంకోర్టు కేసుదర్యాప్తులో ఇదే తీర్పు వస్తే ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని, అప్పుడు వేరే దారి ఉండదని, కనుక రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు స్థల యజమానులు సంత యజమానులు కలిపి కూర్చుని రాజీమార్గంలో ప్రజలకు స%శీ%త స్థలం దక్కేలా చేయాలని దాని కొరకు ప్రభుత్వం ద్వారా ఏమేమి చేయాలో గతంలో ఏమేమి చేస్తామని హామీలు ఇచ్చారో, వాటి ద్వారానే పరిష్కారం అయ్యే విధంగా చేయాలని లేదా మీ పరపతి ఉపయోగించి వారిని ఒప్పించి సొంత యజమానులు, ప్రజలు ఎంత స్థలం కావాలో అడిగితే అంతస్థలాన్ని ఇప్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఇది సంత స్థలం పై ఆధారపడిన ప్రజల మనోభావాలను వారి కోరికలను అఖిలపక్ష ఐక్యవేదిక పత్రికల ద్వారా చెప్పున్న విషయాలు. మాకు ప్రజల బాగోగులు మాత్రమే ఆలోచించే అవసరం ఉన్నది కనుక ఇతరులకు ఎలాంటి లాభాలు,నష్టాలు కలుగుతాయో మాకు అవసరం లేదు అది మీరు మీరు కూర్చుని రాజీ ఒప్పందం ద్వారా సంతస్థలం ప్రజలకు చేకూరేలా చేయాలని మాత్రమే మేము కోరుకుంటున్నాము.ఇది ఇంతకుముందు అన్ని తెలిసీ కూడా రాజకీయ ప్రయోజనాల కోసం సంతస్థలం ప్రజలకు కాకుండా చేసిన నాయకులకు హెచ్చరికలా చేస్తున్న డిమాండ్.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు టి జి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్బాషా, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగోళ్ల శంకర్, బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గౌను గాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## దేశ అభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కృషి

### - రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో బీచుపల్లి యాదవ్ , పల్లెపాగు ప్రశాంత్



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 20 (నిజం న్యూస్): భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్ మదనపూరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీని ముందు చూపుల నాయకునిగా దేశ అభివృద్ధికి కృషి చేసినట్లు కొనియాడారు. విజన్ 20 20 అనే నినాదంతో భారతదేశంలో ఎలక్ట్రానిక్ వాడకాలు వంటి సాంకేతిక రంగాల్లో ఎంతో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన , విద్య వైద్యం వంటి వాటితో పాటు దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. అనంతరం కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు ఎన్.జే బోయజ్, కృష్ణ రెడ్డి, వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, కొత్తకోట పట్టణ సీనియర్ నాయకులు సలీం ఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రాములు, ముంత లక్ష్మయ్య, రంగ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చర్ల పల్లి శేఖర్ రెడ్డి, సంద వెంకటేష్, మండల ప్రచార కార్యదర్శి మోహన్ రెడ్డి, పట్టణ కార్యదర్శి రవీందర్ రెడ్డి,ముస్తఫా,కదిరే సాయిలు యాదవ్, సుభాష్, ముంత సాయిలు యాదవ్, సాయిరాం. మతిన్, కరాటే శీను, జైకే రాజు, ఈజాజ్ అలీ,యాదయ్య సాగర్, షిమ్మీ యాసున్ ,ఇస్సాక్ . ప్రసాద్, అంజన్న యాదవ్ , బాలరాజ్, మహేష్, మొద్దు నవీన్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, మహేష్, బాబా,రఫీక్, వినోద్ కొత్తకోట సోషల్ మీడియా కార్తీక్ గౌడ్, దేవరకద్ర జిఎంఆర్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం, ఎయిర్ బెలూన్ ప్రారంభించిన జోనల్ కమిషనర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్) మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డులో జోనల్ కమిషనర్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఏ ఈ, ఎంటమాలజీ స్టాఫ్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఈ రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటామని ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం దోమల వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం అని, దోమల వల్ల ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారని. ప్రజలను ప్రభావితం చేసే దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై దృష్టి పెట్టడమే దీని లక్ష్యం. ప్రజలను ప్రభావితం చేసే అనేక ప్రాణాంతక వ్యాధులకు దోమలు ప్రధాన వాహకాలు దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులు జికా వైరస్, వెస్ట్ నైల్ వైరస్, చికున్గున్యా వైరస్, డెంగ్యూ మలేరియా మానవులకు వ్యాప్తిచేస్తాయి, దోమలను నివారించాలంటే ఇంటి చుట్టూ నిలిచిపోయిన నీటిని శుభ్రం చేసుకోవాలని,వివిధ దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడానికి వాటి నుండి రక్షించడానికి తగిన నివారణ చర్యలు తీసుకోవడానికి ఈ ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు,

## కొత్తకోట మున్సిపాలిటీలో పేరుకు మాత్రమే ఫ్రై..డే డ్రై..డే కార్యక్రమాలు

### - పడకేసిన పారిశుద్ధం పట్టించుకోని మున్సిపల్ చైర్మన్ సుకేషిని
### - రాచరికపు వ్యవస్థను పోలిన మున్సిపల్ చైర్మన్.. భర్త పిత్తనం
### - మున్సిపల్ కౌన్సిలర్ కోమ్ము భరత్ భూషణ్



దేవరకద్ర/ఆగస్టు 20 (నిజం న్యూస్): కొత్తకోటలో ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేసిన విశ్వేశ్వర కేవలం పేరుకు మాత్రమే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపడుతున్నారని కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ వార్డులో రోడ్డు ఆక్రమణకు గురైందని.. రహదారిలో వర్షపు నీరు మురుగునీరుగా తయారై రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడిందని స్కూల్ కి వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులు వార్డు ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేయని పనులకు భూమి పూజలు చేసేటువంటి మున్సిపల్ చైర్మన్ భర్త.. తీర్మానం అయిన పనులను ప్రారంభించకపోవడం కక్ష సాధింపు చర్యగా పేర్కొన్నారు. స్త్రీ పురుషులు సమానమే అని ప్రభుత్వం కొత్తకోట మున్సిపాలిటీకి చైర్మన్ పదవికి మహిళా రిజర్వేషన్ కేటాయిస్తే..భార్య చైర్మన్ అయితే భర్త పిత్తనం ఏంటని ప్రశ్నించారు. పట్టణంలో కేవలం బిఆర్ఎస్ కౌన్సిలర్లు గెలుపొందిన వార్డుల్లో మాత్రమే సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నారని.. మిగతా వార్డు ప్రజల అభివృద్ధికి అడ్డుగా నిలిచారని అన్నారు. పట్టణంలో చాలావరకు వార్డుల్లో పిచ్చి మొక్కలు దర్శనమిచ్చి దుర్గంధపువాసనము వెదజల్లుతున్నాయన్నారు. ఇందులో భాగంగా 11వ వార్డులో ప్రజల ఆరోగ్య సంరక్షణకు మెడికల్ క్యాంపు నిర్వహించామని అన్నారు. అభివృద్ధికి నోచుకోని అపరిశుభ్రమైన వార్డుల్లో ప్రజలు డెంగు మలేరియా వంటి వ్యాధుల బారిన పడిన పరామర్శించే ఓపిక మున్సిపల్ చైర్మన్ కు కమీషనర్ లకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ , బాలు , మెడికల్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వరంలో ఉచిత వైద్య శిబిరం




కల్వకుర్తి తలకొండపల్లి మండలం ఆగస్ట్ 20 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- తలకొండపల్లి మండలం పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో వర్షాకాలం సీజన్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొండపల్లి జడ్పీటీసీ తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పల డాక్టర్ అఖిల్,తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో 196 మంది రోగులకు జనరల్, బిపి, షుగర్ పరీక్షలు చేసి జలుబు దగ్గు గొంతు నొప్పి వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన రోగులకు 196 మంది కి మందులు అందజేయడమే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీజనల్ రక్షించుకో వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, అన్నం మోహన్ రెడ్డి,మీసాల మధు మహేష్,మాజీ ఉప సర్పంచ్ చంద్రమౌళి,వంశీ, శివ, మైసయ్య,మల్లయ్య, పెంటయ్య, లక్ష్మియ్య,నరసింహ, గ్రామ పెద్దలు నాయకులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.

## ప్రపంచ దోమల దినోత్సవం అవగాహన సదస్సు

### - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్)ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన దోమల నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమం లో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఈ రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటామని ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం దోమల వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం అని, మరియు దోమల వల్ల ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారని. ప్రజలను ప్రభావితం చేసే దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై దృష్టి పెట్టడమే దీని లక్ష్యం. ప్రజలను ప్రభావితం చేసే అనేక ప్రాణాంతక వ్యాధులకు దోమలు ప్రధాన వాహకాలు దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులు జికా వైరస్, వెస్ట్ నైల్ వైరస్, చికున్గున్యా వైరస్, డెంగ్యూ మరియు మలేరియా మానవులకు వ్యాప్తిచేస్తాయి, దోమలను నివారించాలంటే ఇంటి చుట్టూ నిలిచిపోయిన నీటిని శుభ్రం చేసుకోవాలని,వివిధ దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడానికి మరియు వాటి నుండి రక్షించడానికి తగిన నివారణ చర్యలు తీసుకోవడానికి ఈ ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా జలమయం ఐన కాప్రా డివిజన్ సాయి రామ్ నగర్ కాలనీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్ )భారీ వర్షాల కారణంగా జలమయమైన సాయిరాం నగర్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడుతూభారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అనిఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసర అయితే తప్ప బయటకు రాకూడదు అని ఆయన అన్నారు.ప్రభుత్వ అధికారులు ,యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అలర్ట్ గా ఉండాలి..అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ లు ఏర్పాటు చేసి ,పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలి అనిప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సంరక్షణకు మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 20 (నిజం న్యూస్): కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోచమ్మ బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమాన్నికి మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుకేశిని మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు వాటిల్లకుండా ధనధాన్యాలతో సిరిసంపదలు చేకూరాలని భగవంతుని ఆశిస్తూ ప్రదక్షిణలు చేశామన్నారు. పట్టణ గ్రామ ప్రజలతోపాటు అందరూ బాగుండాలి..అందరిలో మనం ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరినట్లు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలి

రామగుండం ఆగస్టు 20, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు పిఆర్సి వేతన సవరణలు చేయాలి.మున్సిపల్ స్టాఫ్ %డ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం డిమాండ్.గోదావరిఖని లో మున్సిపల్ కార్మికల సమస్యలు తెలుసుకుంటున్న ఏసురత్నం, మద్దెల దినేష్.



# గూడూరు మండలంలోని కోబల్ తండాగ్రామపంచాయతీ పరిధిలో బాత్రూంల అవినీతి

**- 638 మంది లబ్ధిదారులకు స్వచ్ఛభారత్ స్వచ్ఛ గ్రామం పేరుతో బాత్రూంలు మంజూరు.**

**- గ్రామంలో ఉన్న కొందరు రాజకీయ నాయకులు, అధికారులతో కొమ్ముకై లబ్ధిదారులకు మోసం చేసిన వైనం.**

**- పేద ప్రజలను అన్యాయానికి గురిచేసి దొంగ బిల్లులను తీసుకొని స్థానిక అధికారులతో కలిసి అవినీతికి పాల్పడ్డ నాయకులు.**

**- జిల్లా కలెక్టర్ కు బాత్రూంల అవినీతి నాయకుల పై, అధికారులు పై ఫిర్యాదు ఇచ్చిన బానోతు మోహన్ నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని కొబల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో నిరుపేద కుటుంబలకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ గ్రామం అనే పేరుతో బాత్రూములు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామంలో మొత్తం (638 ) మంది లబ్ధిదారులకు బాత్రూంలు మంజూరు చేశారు. పూర్తిగా నిర్మాణం కాకుండానే కొంతమంది గ్రామంలో ఉన్న లీడర్లు అధికారులతో కుమ్మక్కై లబ్ధిదారులకు మోసం చేసి వారి పేరుమీద మంజూరు ఐన వాటికి బిల్లులను విడుపంచుకొని పేద ప్రజలకు అన్యాయనికి గురిచేసి దొంగ బిల్లులను తీసుకొని స్థానిక అధికారులతో కలిసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డరు.కావున నిరుపేద ప్రజలకు మోసం చేసి అక్రమ బాత్ రూం బిల్లులను కాజేసిన నాయకులను వారికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై తక్షణమే విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోని పేద ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బానోతు మోహన్ నాయక్. భూక్య బన్సీలాల్ నాయక్, గ్రామ ప్రజలు.

# తెలంగాణ రాష్ట్రంలోనే గోదావరిఖని ఆర్టీసీ డిపో అత్యధిక కిలోమీటర్లు తిరగడంలో.. చరిత్ర



రామగుండం ఆగస్టు 20 ,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో.. తెలంగాణలోని 97 డిపోలలో.. అత్యధికంగా 76 వేల 383 కిలోమీటర్ల ప్రయాణంలో గోదావరిఖని డిపో చరిత్ర సృష్టించింది. రాఖీ పండుగ రోజున ప్రయాణికులను తరలించడంలో, 125 ఓఆర్ నీ సాధించింది. 60. లక్షల 55 వేల 90 రూపాయలతో.. ఇంతకు ముందు ఉన్న రికార్డును బద్దలు కొట్టింది. ఈ విజయంలో ..ప్రతి ఉద్యోగునీ సి ఎం డి సజ్జనార్ అభినందించారు.ఈ విషయాన్ని మంగళవారం డిపో మేనేజర్ నాగభూషణం తెలియజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కు, తోటి ఉద్యోగులు, సిబ్బందికి కష్టపడ్డ ప్రతి ఉద్యోగికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో.. శ్రమిస్తే రాష్ట్రంలోనే అన్ని విధాలుగా నెంబర్ వన్ గా.. ఉంటామని డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలు



రామగుండం ఆగస్టు 20 ,నిజం న్యూస్. మంగళవారం రోజున స్థానిక జిఎం ఆఫీస్ వద్దగల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బొంతల రాజేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో..రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్యఅతిథిగా వారి చేతుల మీదుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ..తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత ధీరుడు,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, గాంధీ వారసత్వాన్ని పుచ్చుకొనిదేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరామరుడుసాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పునాదులు వేసిన మేధావి.వారి ఆశయ సాధనకై పునరంకితం కావాలని,ఐటి రంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడి ముమ్మందుకు సాగిపోవాలని, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ జయంతి నివాళులు అర్పిస్తూ.. మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- రెవెన్యూ యాక్ట్ పై జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజన్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలి.**

**- రాష్ట్ర వ్యాప్తగా పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తు లను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.**

**- రెవిన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్).హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు మరింత వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23 లేదా 24 తేదీలలో జిల్లా స్థాయిలలో మేధావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని సూచించారు,రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు,ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించి సరియైన వాటిని పరిష్కరించాలన్నారు. రెవెన్యూ,ఎల్ఆర్ఎస్ లకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ ,తొర్రూర్, ఆర్డీఓలు అలివేలు, నరసింహారావు, డిపిఓ హరిప్రసాద్, ఆర్అండ్బి ఈఈ బిమ్లా నాయక్, తహసిల్దార్స్ భద్రకాళి, భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం :సాటి మూగ జీవి పై మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ పోలీసులు



రామగుండం ఆగస్టు 20, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని,రాజీవ్ రహదారి పెద్దపల్లి నుంచి గోదావరిఖని వచ్చే దారిలో.. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీకి ఎదురుగా రోడ్డుపై.. కుక్క (మూగ జీవి) చనిపోవడం జరిగినది. రామగుండం ట్రాఫిక్ సిఐ పీ. రాజేంద్రప్రసాద్, పోలీసులు దాన్ని గమనించి రోడ్డు మీద ఉన్న, చనిపోయిన కుక్కను ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా.. చనిపోయిన మూగజీవాన్ని తొలగించడం జరిగినది. ట్రాఫిక్ కు ఎల్లవేళలా అంతరాయం కలగకుండా చూసే రామగుండం పోలీసులకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.విధి నిర్వహణ కూడా ఎల్లవేళలా చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా చేస్తున్నారు. ఈరోజు అనగా మంగళవారం స్థానిక మునిసిపల్ జంక్షన్ వద్ద, ట్రాఫిక్ సిఐ రాజేంద్రప్రసాద్, ఎస్సై హరి శేఖర్ మునిసిపల్ టీ జంక్షన్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా.. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు చెక్ చేయడం జరిగినది. అట్టి వాహనాలకు ఫైన్ వేయడం మరియు నెంబర్ ప్లేట్లు ను అమర్చుకోమని తెలపడం జరిగినది. ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు హెల్మెట్లు మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించమని తెలియజేయడం జరిగినది. మీ ప్రయాణం సక్రమంగా జరిగితే, మీ జీవితం మీ కుటుంబ జీవితం బాగుంటుందని ట్రాఫిక్ పోలీసులు వారికి సూచనలు చేయడం జరిగినది.

# రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్.**



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 20:రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ సక్రమంగా అమలయేటట్టు చర్యలు తీసుకోవాలన,సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం కురవి మండల కార్యాలయంలో సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు...జిల్లాలో 2 లక్షల రుణమాఫీ సక్రమంగా అమలు కావడం లేదని కేవలం 50% కంటే లోపే రుణమాఫీ జరిగిందని తక్షణం అధికారులు స్పందించి అర్హులైన అందరికీ రెండు లక్షల రుణమాఫీ అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఏలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయాలని,అలాగే కొత్త రుణాలను వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఇప్పటికే జిల్లాలో రైతులు నాట్లు వేసి పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం రుణాలు ఇవ్వకపోతే ప్రైవేట్ వడ్డీ వ్యాపారం ద్వారా మోసపోవాల్సిన పరిస్థితి వస్తుందని,తక్షణం ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.అలాగే ప్రభుత్వం పెంచిన ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని కోరారు.కొత్త రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం మీన మేషాలు లెక్కపెట్టకుండా తక్షణం కొత్త కార్డు ఇవ్వాలని ఆయనే కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు,మండల కార్యదర్శి మలేడి కోటయ్య,సిపిఎం మండల నాయకులు జంగం ఉప్పలయ్య,ఎస్కే మల్సూర్,కట్ల కృష్ణయ్య, మాలోత్ కిషన్,పోతుగంటి మల్లయ్య,తగరం తిరుపతి,కొర్ని రాములు,చల్లగుల్ల మల్లయ్య,గంధసిరి శ్రీనివాస్ జ్యోతిబసు,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు





కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 20: మాజీ మంత్రి,మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు నేడు ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మొదట కురవి వీరభద్రస్వామి దేవాలయంలో రెడ్యానాయక్ పేరు మీద అర్చన,ప్రత్యేక పూజలు చేయించి వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అంటూ మనస్ఫూర్తిగా ఆ దేవుణ్ణి కోరుకోవడం జరిగింది.దేవాలయంలో పూజ కార్యక్రమం అనంతరం ఉగ్గపల్లి వెళ్లి శాలువా,బొకేతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి,మండల అధ్యక్షుడు తోట లాలయ్య,సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య,ఆలయ మాజీ ఛైర్మన్ బాదవత్ రాజునాయక్,బిఆర్ఎస్ మండల నాయకులు నూతక్కి నరసింహా రావు,నూతక్కి సాంబశివరావు, కొనతం విజయ్,నామ సైదులు,చంద్ర రెడ్డి,కిన్నెర మల్లయ్య,యూత్ మండల అధ్యక్షుడు బాణోత్ రమేష్ నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాణోత్ రామునాయక్,దుడ్డేల వినోద్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల సందీప్,యూత్ మండల నాయకులు బాణోత్ గణేష్,శ్రీను,వెంకన్న,రొయ్యల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ,రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**- వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, మురళి నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డిసిసి పార్టీ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ , అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ:1944 ఆగష్టు 20 –1991 మే 21న, ఇందిరా గాంధీ, ఫిరోజ్ ఖాన్ ల పెద్ద కుమారుడు, భారతదేశ 6వ ప్రధానమంత్రిగా గాంధీ 1984, అక్టోబరు 31 న తల్లి మరణంతో ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయం పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ, భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించినవారిలో అతి పిన్న వయస్కుడు.శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్.టి.టి.ఈ చేసిన మానవ బాంబు దాడిలోమరణించాడు. ఇతని వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడంజరుగుతుంది.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టిసారించింది.భారతదేశానికి ఐటీ రంగాన్ని తీసుకువచ్చిన ఘనత,కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు.రాజీవ్ గాంధీ ఎన్నికల ర్యాలీలో 21 మే 1991న ఆత్మాహుతి బాంబర్ ద్వారా హత్య చేయబడ్డారు. 1991లో ఆయన ప్రజాసేవకు భారతరత్న పురస్కారం పొందారు అని వ్యాఖ్యఈ కార్యక్రమానికి, పట్టణ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసి ఉపాధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, పట్టణ పలువార్డుల కౌన్సిలర్లు,యూత్ నాయకులు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సత్యమానురమ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, తదితర మహిళలు, వివిధ గ్రామాల కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పురుడుపోసిన 108 అంబులెన్స్ టెక్నిషియన్

**- సుఖ ప్రసవంలో మగ బిడ్డ జననంతో ఆనందంలో కుటుంబ సభ్యులు.**



ఏటూరునాగారం(బిజినేపల్లి) ఆగస్ట్ 20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిజినేపల్లి గ్రామానికి చెందిన కురసం నాగిని అనే గర్భిణికి 8 నెలలు నిండి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు.దగ్గర్లోని అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతోఏటూరునాగారం మండలం అంబులెన్స్ కి సమాచారం అందింది విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఈఎంటిశివలింగంప్రసాద్,పైలట్ వినోద్ ఫోన్ లో గర్భిణీ స్త్రీ ప్రస్తుతపరిస్థితితెలుసుకుంటూ ,ధైర్యంగా ఉండాలని, తక్షణ పరిస్తితులో తీలుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ హుటాహుటిన గర్భిణీ స్త్రీ ఇంటికి చెరుకొని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ప్రసవం అయ్యే సమయం రావడం తో ఈఆర్ సిపి డాక్టర్ షర్మిల సూచన సలహాలతో వారి ఇంటి వద్దనే పురుడుపోయ్యగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డలకు కావాల్సిన ప్రథమ చికిత్సను అందించి ఆరోగ్యం గా ఉన్న తల్లి బిడ్డలను మెరుగైన వైద్యం కోసం వాజెడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రసవం అయిన విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు.8 నెలలకే పురిటి నొప్పులు వస్తుండగా ఆందోళనలకు గురైన గొత్తికోయ కుటుంబానికి దూరం నుండి మెరుపు వేగం తో వచ్చి సుఖ ప్రసవం చెయ్యగా ఆనందం వ్యక్తం చేశారు.108 సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనలో గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు,స్థానిక ఆశ వర్కర్ ఉన్నారు.

# గోదావరిఖని డైలీ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో.. మైసమ్మ బోనాలు



రామగుండం ఆగస్టు 20 ,నిజం న్యూస్. గోదావరిఖని మంగళవారం శ్రీశ్రీశ్రీ. మైసమ్మ తల్లి పట్నాల, బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకున్న తదుపరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రామగుండం శాసనసభ్యులురాజ్ ఠాగూర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై గుంతలు పూడ్చిన నేషనల్ హైవే అధికారులు



ఏటూరునాగారం ఆగస్ట్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత పూడ్చి వేయడం జరిగిందని నేషనల్ హై వే ఈ ఈ కె. మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం ఏటూరు నాగారం - చిన్నబోయినపల్లి ప్రధాన జాతీయ రహదారిపై భారీ వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను నేషనల్ హైవే అధికారులు, జాతీయ రహదారిని పరిశీలించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్డు లేవలింగ్ చెయడం జరిగినదని తెలియపరిచారు.

## కురవి ఎస్సై సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 20: మండల కేంద్రంలోని కురవి పోలీస్ స్టేషన్ ఎస్సైగా సతీష్,ఏఎస్ఐ వెంకన్న నూతన బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కురవి టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నారాయణ రాజేంద్ర కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎంసి చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిండ్ల ఆనందం,బుక్క నాగరాజు,కనుగంటి వీరన్న,చిన్నం శ్రీనివాస్,కంచం నాగరాజు,తరాల వీరన్న,కత్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు

## గార్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



గార్ల, ఆగస్టు 20, నిజం న్యూస్:– మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, ఆగస్టు 20న మంగళవారం నాడు, గార్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించారు. స్టేషన్కు రాగానే పరిసరాలను పూర్తిగా పరిశీలించి సిబ్బంది పరిశుభ్రతపై మరింత శ్రద్దను వహించాలని సూచించారు.వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు, ఇతర ప్రాపర్టీ ని వీలైనంత త్వరగా తొలగించి పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసరాలను ఆహ్లాద్దకరంగా మార్చాలని ఎస్పీ సిబ్బందికి తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను, స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను, సిబ్బంది విధుల వివరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ న్యాయం చేకూర్చే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. రికార్డులను కేసులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎటువంటి పెండెన్సీ లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో విధులు గురించి అడిగి తగు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, గార్ల బయ్యారం సీఐ రవి, డి.సి.ఆర్.బి సీఐ సత్యనారాయణ,ఎస్.ఐ జీనత్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా.. రేపు మాల మహానాడు బంధు పిలుపు




రామగుండం ఆగస్టు 20, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, మంగళవారం గోదావరిఖని చౌరస్తా వద్ద మాల మహానాడు కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ విషయంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు శాస్త్రీయత లేకుండా.. ఇష్టానుసారంగా నిర్ణయించారని, దీన్ని అన్ని దళిత సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. రేపు జరగబోవు భారత్ బంద్ పిలుపుకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటి, నంది నగేష్, మాలే మధు, ఎరుకల లింగమూర్తి, ఎరుకల లక్ష్మణరావు, అప్పల పోశం, దాసరి రమేష్, కొండ కుమార్, బొమ్మక వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల నాయకుడు రావూజీ వర్ధంతి వేడుకలు



గార్ల, ఆగస్టు 20,నిజం న్యూస్:– సిపిఎం సీనియర్ నాయకులు, అమరజీవి కామ్రేడ్ ఇస్లావత్ రావూజీ వర్ధంతి వేడుకలను సిపిఎం అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం గ్రామ చౌరస్తా లో ఉన్న రావూజీ స్థూపం రావూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు కందునూరి కవితా,భూక్య హరి నాయక్, మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం,బి.లోకేశ్వరావు,ఎ.వీరాస్వామీ,బి.ఉపేందర్ రెడ్డి,యం.శాంతి కుమార్,జి.వశ్యానాయక్,ఈ.రాము,రామయ్య,వి.మోహన్,ఎన్ వెంకటేశ్వర్లు,నంద్యా,జి.వీరభద్రం,టి.నాగేశ్వరావు,నాగరాజు,లాయర్ హరి,మల్లిబాబు,రమేష్,రాములు,శంకర్,మంగిలాల్,ప్రజా సంఘాల నాయకులు, రావూజీ కుటుంబ సభ్యులు,గ్రామస్థులు తదితరులు నివాళులు అర్పించారు.

**గార్ల, ఆగస్టు 20, నిజం న్యూస్:–**దివంగత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, పలు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని సీతంపేట రోడ్డులో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ముందుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పీసీసీ సభ్యులు రావూరి వెంకట్రామయ్య ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎడ్ల అప్పయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ గారు, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శ్రీమతి సంసద్ బేగం పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# రాబోయే 5 రోజుల పాటు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి.**




ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తిచేయాలి.3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి.నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై వర్క్ షాప్ నిర్వహణ. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఎల్ .ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి.రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండాచర్యలుతీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్ధవంతంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సి.ఎస్. శాంతి కుమారి,ఇతరఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తొ కలసి ఈ విడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకొని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు.ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24వ తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠిన శిక్ష విధించాలి

**- ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో లో ధర్నా నిర్వహించడం జరిగింది.**

**- నిర్భయ,ఫోక్సు చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి.**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్.**




కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 20:ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కురవి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో విద్యార్థినిలతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొలిపాక వీరేందర్ మాట్లాడుతూ ...కోల్కత్తా నగరంలో ఆర్జిగర్ ప్రభుత్వ ఆస్పత్రి,మెడికల్ కాలేజ్లో పనిచేస్తున్న మహిళా జూనియర్ డాక్టర్పై అమానుషంగా లైంగికదాడికి పాల్పడి..హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కురవి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో విద్యార్థినులతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మానస,ప్రవళిక,నర్మద, అక్షిత,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం కేసులో ఆరుగురికి 3 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు జరిమానా

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 20 నిజం న్యూస్పూపాలపల్లి గ్రామానికి చెందిన మల్లెల రాజశేఖర్ మరియు తన తల్లి, తండ్రి ,అన్న,చెల్లి, బావ లకు తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత. 3 సంవత్సరములు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు అని మరిపెడ ఎస్ఐ బి. సతీష్ . తెలిపిన వివరాల ప్రకారం 2022వ సంవత్సరంలో సీతారాంపురంకు చెందిన ప్రవళికకు భూపాలపల్లికి చెందిన మల్లేరు రాజశేఖర్ తో వివాహం జరిగింది అనంతరం అదనపు కట్నం తీసుకు రమ్మని కుటుంబమంతా వేదించగా 2022లో మల్లెల ప్రవళిక అట్టి విషయంపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ఐ ఆర్. భిక్షపతి కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు, కోర్ట్ లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి .గణేష్ ఆనంద్ ,స్వప్న , వాదించారు కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత , మల్లెల రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులకుమూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు . కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణ ను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ రాజు కుమార్ గౌడ్, ఎస్ఐ బి. సతీష్ అభినందించారు

## పెండింగ్ లో వున్నా రోడ్ల పనులు పూర్తి చేయాలి

**- బీజేపీ జిల్లా నాయకుడు వాసం సారయ్య**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు20(నిజం న్యూస్ ) కొత్తగూడ మండలంలో పెండింగ్లో ఉన్న రహదారుల పనులను త్వరతగతిన పూర్తిచేయాలని బిజెపి జిల్లా నాయకులు వాసంసారయ్య డిమాండ్ చేశారు మండలంలో అసంపూర్తిగా ఉన్న పలురోడ్లను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో రోడ్ల స్థితి అతి దారుణంగా ఉందని మంజూరు అయిన పనులు కొంతమేరకే చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో రహదారుల పనులు చేపట్టాలని కోరారు అంతేకాకుండా కొత్తగూడ మండల కేంద్రం నుండి మహబూబాబాద్ కు వెళ్లే రహదారి మరియు నర్సంపేట పట్టణానికి వెళ్లే రహదారిలను డబల్ రోడ్డు చేయాలని డిమాండ్ చేశారు. కి దిశగా స్థానిక మంత్రి సీతక్క గారు చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జాడి సారయ్య, వాస మునిందర్, శిర బోయిన యాకయ్య,భానోత్ హరిలాల్, శరత్ తదితరులు పాల్గొన్నారు

## రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



ఏటూరునాగారం(రామప్ప)ఆగస్ట్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మంగళవారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ను రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తొ కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, భూపాలపల్లి, వర్ధన్నపేట, ఎమ్మెల్యేలుసత్యనారాయణరావు, నాగరాజు, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వేడుకలు



గార్ల, ఆగస్టు 20, నిజం న్యూస్:– దివంగత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, పలు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని సీతంపేట రోడ్డులో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ముందుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పీసీసీ సభ్యులు రావూరి వెంకట్రామయ్య ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎడ్ల అప్పయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ గారు, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శ్రీమతి సంసద్ బేగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిర్లాపురం గల విగ్రహం నందు పెద్ద ఎత్తున కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ప్రపంచ దేశాల సరసన చేర్చిన ఘనత శ్రీ రాజీవ్ గాంధీ ఎన్నటికి మరువబోరని ప్రసంగించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ అర్జున , కొనకంచి రామకృష్ణారావు, కొనతం సత్యనారాయణరెడ్డి, రావూరి మోహన్ రావు ,దికొండ రాము, జరుపుల పృధ్విరాజ్ నాయక్, భానోత్ హాతిరాం, షేక్ యాకుబ్ పాషా, పిల్లలమర్రి వీరస్వామి, వీరు నాయక్, భూక్యా నందు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రుణమాఫీ కాలేదని రైతుల రాస్తారోకో...



బయ్యారం:ఆగష్టు. 20.(నిజం చెపుతాం )బయ్యారం, ఇల్లందు ప్రధాన రహదారి పై రైతులు నిరసన తెలిపారు.సియం రేవంత్ రెడ్డి స్పందించి బయ్యారం మండల రైతు రుణమాఫీ విషయంలో చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . బ్యాంక్ అధికారులు రైతుల పేర్లు పంపించే విషయంలో అవకతవకలు జరిగి టెక్నికల్ ప్రాబ్లం వల్ల బయ్యారం మండల రైతుల రుణమాఫీ విషయంలో అన్యాయం జరిగింది. అదే విధంగా రేషన్ కార్డు ప్రకారం రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే పైన ఉన్న రుణాలను కట్టమని షరతులు కాకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి.కావున దయచేసి మా రైతులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాం.రాస్తారోకో విషయం తెలుసుకున్న ఎస్ ఐ తిరుపతి రుణ మాఫీ కానీ రైతులకు నచ్చచెప్పి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం తో ఆందోళన విరమించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 80 వ జయంతి



చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 20(నిజం న్యూస్ )చెన్నరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు దేశసేవకు జీవితాన్ని దారపోసి భరతమాత ఒడిలో తుది శ్వాస వదిలిన దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవగాంధి 80 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నరసయ్యగౌడ్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేనా రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నన్నేబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య కుండే కుమారస్వామి రాదారపు సంజీవరెడ్డి బొంత సురేష్ తదితరులు గ్రామ యువజన నాయకులు పాల్గొన్నారు



**కురవి,సీరోల్,నిజంచెపుతాం,ఆగస్టు,20:** సీరోలు మండలం కోత్తూరు (సి) గ్రామం లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ,జయంతి వేడుకలు సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందడానికి నాడు రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలే కారణమని .విద్య,వైద్య,వ్యవసాయ రంగాల్లో కీలక మార్పులు తెచ్చి ప్రపంచ దేశాల్లో భారత్ కు ఒక గుర్తింపు తీసుకోచ్చారని వేణు తెలిపారు.పొరుగు దేశాలతో సత్సంబంధాలు కోనసాగించడం కోసం ఎంతో కృషి చేశారని అటువంటి మహనీయుని సేవలు భావి తరాలు కూడా స్మరించుకోవాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల క్రిష్ణా రెడ్డి,చిప్పరపల్లి వెంకన్న,మల్సూరు, లక్ష్మీ నారాయణ,బోమ్మగాని మల్సూరు,దయ్యాల బాబు,కర్ణ,శ్రీను,సోమయ్య.ఒంకార్.వెంకన్న,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం



**- శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ శ్రీ దనసరి సూర్య**

ఏటూరునాగారం(మంగపేట)ఆగస్ట్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఫాదర్ కొలంభో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లి మెడికర్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ చిన్నప్ప రెడ్డి వారి బృందంచేటైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ,లివర్,గుండె,కిడ్నీ,కాళ్ళ నొప్పులు.మొదలగు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందిదాదాపుగా సుమారుగా 800 నుండి 900 వందల మందికి పైగా మెగా వైద్య శిభిరానికి హాజరై వారి ఆరోగ్యా సమస్యలును చూపించుకొని విజయవంతం చేయడం జరిగింది.ఈ వైద్య శిభిరం లో ప్రజలు మాట్లాడుతూ సీతక్క గారు ఇప్పుడే కాదు ఎప్పుడైనా ఎక్కడ ఉన్న ప్రజల కోసంమే పని చేస్తుంది అని అన్నారు పట్టణ కేంద్రం లో ప్రవేట్ హాస్పటల్ కి వెల్తే లేని పోని సమస్యలు ఉన్నాయని ఎక్కువ మొత్తంలో డబ్బులు అవుతున్నాయి. కానీ ఎలాంటి క్యాంపులు పెట్టీ ప్రజల అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని వైద్య శిబిరం నిర్వహించడం మాలాంటి పెద ప్రజలకు బాగుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉప అధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, ప్రధాన కార్యదర్శి కటబోయిన నర్సింహా రావ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు టీవీ హిదయాతుళ్ళ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, మండల కార్యదర్శి ఏంపల్లి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగం భాను, ఉప అధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శి లు చెట్టుపల్లి ముకుందాం, బడిశా ఆదినారాయణ, గ్రామ అధ్యక్షులు ఎస్కె హుసేన్, తాతినేని హరికృష్ణ, మండల సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొమరం బాలన్న,బసరికాని హరికృష్ణ, నాగార్జున, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, నరేష్,ఎడ్ల అర్జున్, బూర్గుల సతీష్, మీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ చర్యలు చేపట్టాలి..

**-ఆనేపురం గ్రామ పరిశీలనలో జెడ్పి సీఈవో పి నర్మద**





డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 20 నిజం న్యూస్ పారిశుద్ధ్య పనులు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని జెడ్పి సీఈవో పి నర్మద అధికారులను ఆదేశించారు. మంగళవారం మరిపెడ మండలంలోని ఆనేపురం ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఆమె పర్యటించారు. శానిటేషన్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సైడ్ కాల్వల పూడికతీత తీయించాలని, పిచ్చి మొక్కలు తొలగించి, దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించాలన్నారు. గ్రామంలోని వీధిలైట్లు వెలిగేటట్లు చూడాలని స్థానిక కార్యదర్శులకు ఆమె సూచించారు. జిల్లావ్యాప్తంగా వైరల్ జ్వరాలు వస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి తండాలు వివిధ కాలనీలు తిరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి విజయ, పంచాయతీ కార్యదర్శులు రామోజీ, మాజీ సర్పంచులు దామర్ల వీరన్న, గుగులోత్ సురా నాయక్, గ్రామపంచాయతీ కారో బార్లు మల్టీ పర్పస్ వర్కర్లు ఉన్నారు.

**-ఓటర్ లిస్టును సిద్ధం చేయాలి ..**

జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీలలో ఉన్న ఓటర్ లిస్టును ఒక్కసారి పరిశీలించాలని. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు లిస్టు తనిఖీ చేసి సరిచేసుకోవాలని జెడ్పి సీఈవో పి నర్మద అన్నారు. మంగళవారం మరిపెడ ఎంపీడీవో కార్యాలయం కు వచ్చిన సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ నర్మదా మాట్లాడారు గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న ఓటర్ లిస్టుకు ఇప్పుడు వచ్చే ఓటర్ లిస్ట్ కు తేడా ఉంటుందన్నారు. ఓటర్ లిస్ట్ మొత్తాన్ని ఒడపోయాలని ,తప్పు ఒప్పులు ఉంటే సరి చేసుకోవాలని స్థానిక బి ఎల్ వో ల సహకారంతో వార్డుల వారిగా లిస్ట్ ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు ఓటర్ లిస్టును తయారు చేయాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి విజయ, కార్యాలయ సూపర్డెంట్ నాగుల యాకూబ్ పాషా, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఆపరేటర్లు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులను అందించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 20(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండలం ధర్మ తండా గ్రామ పంచాయతీ పరిధిలో సీఎం రిలీఫ్ చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు వరంగల్ జిల్లా కార్యదర్శి మొగలి వెంకట్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు భూక్య శంకర్ ఆధ్వర్యంలో నాయకులు బోడ రవి కార్యకర్తలు చెక్కులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలోభూక్యా భాస్కర్, బాలు, నరసింహ, పమ్మి శీను రమేష్,సూర్య రాజు, బాలు,పట్టాభి,అమర్సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం



తంగళ్లపల్లి, ఆగస్టు20, (నిజం చెపుతాం) ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా తోబుట్టువులకు రాఖీ కట్టనివ్వ కుండా ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహ రించారని, ఇక్కడ చదువుతున్న విద్యార్థినులతో నిన్నటి రోజున రాఖీలు కట్టించుకోవ డానికి తల్లిదండ్రులు కుటుంబ సమేతంగా వచ్చారు. అయితే ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వారిని పాఠశాల గేటు తెరవకుండా అడ్డుకున్నారని, పిల్లల్ని బయటకి పంపించమని అడిగినా కనికరం చూపలేదు. దీంతో చేసేదేమీ లేక ఆశగా వచ్చిన అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లు కిటికీలోంచి రాఖీలు కట్టారు. గురుకుల విద్యార్థులు, తల్లితండ్రులు రక్షా బంధన్ చేసుకోలేని దుస్థితి కన్నీళ్లతో ఇంటికి వెళ్లి పోవడం అత్యంత బాధా కరమైన విషయం, మానవతా విలువలను పెంపొందించే పండగలను జరుపుకొనివ్వ కుండా పిల్లలు, తల్లి దండ్రుల పట్ల కర్కశంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని, లేకుంటే తీవ్ర ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వంను హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్, టౌన్ జాయింట్ సెక్రటరీ కాసారపు నితిన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రుద్రవేణి ధనుష్, వెంకటేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల, టెక్స్ టైల్ పార్క్ లో ఉపాధి, సబ్సిడీ సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టేస్కో జిఎం. అశోక్ రావుకి వినతి పత్రం అందజేత:**



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు20, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బివైనగర్ లోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో టేస్కో జిఎం అశోక్ రావు, చేనేత జౌళి శాఖ జిల్లా ఎడి. సాగర్ గార్లను కలిసి సిరిసిల్ల, టెక్స్ టైల్ పార్కులో పూర్తి స్థాయిలో పవర్లూమ్ పరిశ్రమలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు సిరిసిల్లలో మీటర్ కు 0-37 పైసలు, టెక్స్ టైల్ పార్కులో మీటర్ కు 1-12 పైసలు తగ్గించి ఇచ్చిన వాటిని వెంటనే అందించాలని, 2023 సంవత్సరానికి సంబంధించిన యారన్ సబ్సిడీ డబ్బులు కూడా కాల యాపన చేయ కుండా వెంటనే కార్మికులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, నాయకులు అన్నల్దాస్ గణేష్, కూచన శంకర్, బెజుగం సురేష్, నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, సబ్బని చంద్రకాంత్, మచ్చ వేణు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో 1213 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,ఆగస్టు 20,(నిజం చెపుతాం) దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1213 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా నేనర్ల రాజు లత దంపతులు, కుటుంబ సభ్యులు, అనుపురం వాస్తవ్యులు తాండ్ర ఝాన్సీ పర్శరాం దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.అన్నదాన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, పాత సంతోష్, పొలాస రాజేందర్, నంది సాయికుమార్, డాక్టర్ కళా అశోక్, నేనర్ల రాజు, నేనర్ల లత మరియూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద



వేములవాడ, ఆగస్టు 20, (నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామినీ తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ దంపతులకు ఆలయ అర్చకులు, ఈఓ కె. వినోద్ రెడ్డి పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు. ఆలయ ఈఓ కే. వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందించారు. వీరి వెంట ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



కల్వకుర్తి తలకొండపల్లి మండలం ఆగస్ట్ 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పరిధిలోని బలుసుల పల్లి తాండ గ్రామపంచాయతీలో. పత్లావత్ రాములు రాత్రి చనిపోవడం జరిగింది ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి 3000 ఆర్థిక సాహయం చేశారు, కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘు రాములు 1000 రూపాయలు ఆర్థిక సాహయం చేశారు వీరంతా మృతుడి ఆత్మకు శాంతి జరగాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీ దేవి రఘు రాములు, మాజి సర్పంచ్ వెంకట్ నారాయణరెడ్డి మాజీ ఉపసర్పంచ్ లు సురేందర్ అత్యా నాయక్, నాయకులు దాసు నాయక్, వెంకటరెడ్డి, రాములు, మోహన్, లక్ష్మణ్ , చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలు



నిజం న్యూస్ గోపలపేట గోపాల్ పేట్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర కార్యకర్తలు,నాయకుల మధ్య స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మంగళవారం ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందాసత్యశీలా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.

# యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పధార్ధాలకు ధూరంగా వుండాలి

**ఎస్సై డి. సుధాకర్:**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పల్లెల్లో ప్రవహిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరి కట్టేందుకు స్థానిక ఎస్సై డి. సుధాకర్ ఆధ్వర్యంలో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డ్రగ్స్ మద్యం ద్వారా కుటుంబాలు చిన్నా భిన్నం కావడంతో పాటు అనారోగ్యాల బారిన పడతారని సూచించారు. యువత మత్తు సేవించి కొన్ని సందర్భాల్లో జైలు పాలు అవుతున్నారని మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరుకుతున్నారని వారికి పరీక్షలు చేయడానికి అనేక పరికరాలు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని గ్రామాల్లో గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సాగు చేస్తున్నట్లు గాని, రవాణా చేస్తున్నట్లు గాని, సేవిస్తున్నట్లు గాని, విక్రయిస్తున్నట్లు గాని తెలిస్తే పోలీసు వారికి ఈ నెంబర్ కి 8712656392 తెలియ జేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై డి సుధాకర్, డాగ్ స్క్వాడ్ పోలీసులు, కార్తీక్, అబ్బాస్, నరేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవ సారథి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ:**
**- మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు:**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు, అనంతరం కేకే కట్ చేసి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కంప్యూటర్, టెలి కమ్యూనికేషన్లను దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని,దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడనీ, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తధితరులు పాల్గొన్నారు.



**ముస్తాబాద్, ఆగస్ట్ 20, (నిజం చెపుతాం)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ మిస్టర్ క్లీన్ ప్రధానిగా పేరు తెచ్చు కున్నారని, సద్భావన యాత్ర మొదలు పెట్టింది రాజీవ్ గాంధీ అని, పారిశ్రామిక విప్లవాన్ని తీసుకొచ్చి కంప్యూటర్‌ను పరిచయం చేశారన్నారు. హైదరాబాద్‌లో కంప్యూటర్ రంగంలో ముందుకు పోవడానికి కారణం ఆ నాటి ముఖ్య మంత్రులు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. 18 ఏండ్లకే యువత పాలనలో భాగస్వామ్యం కావాలని 18 ఏండ్లకే యువకులకు ఓటు హక్కును కల్పించారని తెలిపారు. కొంత మంది కుట్రదారులు కుట్ర చేసి రాజీవ్ గాంధీని చంపారని మండి పడ్డారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ ముందుకు పోతున్నారని, అందుకే ప్రతి ఏటా ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని గజ్జల రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వేములవాడ,ఆగస్టు 20, (నిజం చెపుతాం)** ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత దేశాన్ని అనేక రంగాల్లో అభి వృద్ధి చేసిన ధృవ తార సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి. తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆ విశ్రాంతి ధీరుడు, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, గాంధీ వారసత్వాన్ని పెంచుకొని దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు. సెక్రటేట్లో రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే కేటీఆర్ విగ్రహాన్ని తొలగిస్తామనడం వారి అహంకారానికి నిదర్శనం అని వారన్నారు. ఇలాంటి నీచమైన మాటలు మాట్లాడితే సహించబోమని వారన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ తెలంగాణకు ఉన్నటు వంటి అనుబంధం వెలకట్ట లేనిదని వారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్, పులి రాంబాబు గౌడ్, తూమ్ మధు, దుర్గం పరశురాం, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, ముప్పిడి శ్రీధర్, కొలకాని రాజు, వాస్తాద కృష్ణ, కొక్కుల బాలకృష్ణ, కుతాడి రాజేశం, అక్కన పెల్లి నరేష్, షాహిద్, సాబీర్, దూలం భూమేష్, తిరుపతి, ఖమ్మం గణేష్, సాయిని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీవేములవాడ నియోజకవర్గ అధ్యక్షునికి రాఖీ కట్టిన వారి సోదరి



వేములవాడ, ఆగస్టు 20, (నిజం చెపుతాం) అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకైనా రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసి కంటి అరుణకు వారి స్వగృహంలో తన సోదరీ మణులు అఖిల, సంధ్య నిర్మలలు రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా గసి కంటి అరుణ్ మాట్లాడుతూ, అన్న చెల్లెళ్ళ అనుబంధం, ఆత్మీయ అనురాగలకు మారు పేరు రాఖీ పౌర్ణమి పండుగ అని అన్నారు. వేములవాడ నియోజకవర్గ సోదర సోదరీ మణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# జల మయమైన లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన తుంగతుర్తి రవి, అమర్ సింగ్, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,తోముకుంట్ల శ్రీధర్ రెడ్డి

**- ప్రజలకు ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్ )నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు అమర్ సింగ్,భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తోముకుంట్ల శ్రీధర్ రెడ్డిమున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులతో కలిసి ఒకటో డివిజన్ పరిధిలో భగత్ సింగ్ కాలనీ, తదితర లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. కాలనీల నుండి వర్షపు నీరు బయటకు పోయే విధంగా త్వరగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకటో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మజార్, కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్) మంగళవారం మాజీప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు.దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే స్వేచ్ఛ, సుభిక్ష పరిపాలన జరుగుతుందన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొరడా. సిఐ శివ శంకర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నిజం న్యూస్) జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఓల్డ్ బస్టాండ్ దగ్గర నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సి,లైసెన్స్, పెండింగ్ చాలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలగు వాటి పై టౌన్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 18 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకొని జరిమానా విధించి కొన్ని వాహనాలకు దగ్గర ఉండి నెంబర్ ప్లేట్లు వేయించడం జరిగింది. సెప్టెంబర్ 1 నుండి నారాయణపేట సర్కిల్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అని సీఐ శివశంకర్ తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని సిఐ తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపె వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. చాలా మంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని, వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాల లన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా నియమాలు పాటించా లన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడరాదని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని మరియు సురక్షితంగా తమ గమ్యస్థానాలు చేరుకోవాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి మాత జల్ది బిందె ఊరేగింపు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నిజం న్యూస్) చౌడేశ్వరి మాత అఖండ జ్యోతుల ఉత్సవాల్లో భాగంగా బ్రాహ్మణవాడి చౌడేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సుభాష్ రోడ్ లోని శ్రీ నరసింహ అవధూత మఠం నుండి మేళా తాళలతో భజన సంకీర్తన లతో జల్ది బిందె ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారి మూల విరాట్ విగ్రహనికి పంచామృతాభి షేకం, మహా మంగళ హారతి నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు భక్తులు తోగుట వీర క్షత్రియ సంఘం కుల బందవులు పాల్గొన్నారు.

# ప్రజలను రోగాల బారిన పడేస్తున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తేయాల్సిందే

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్)శ్వాసకోశ చర్మ సంబంధ వ్యాధులకు కారణం అవుతున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాప్రా మండల తహసిల్దార్ సుచరిత తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు.నిబంధనలకు విరుద్ధంగా రామ్కీ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శనగర్లో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను రోగాల బారిన పడేలా రామ్ కి సమస్త ప్రతిరోజు ఇష్టానుసారంగా ఆదర్శనగర్లో లారీలకొద్దీ చెత్తను డంపు చేయడం క్షమించరాని విషయం అన్నారు.ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రామ్కీ ప్రతినిధులను హెచ్చరించారు.చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనను ముమ్మరం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు జమ్మిగడ్డ ఆదర్శనగర్ చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, బిఏ నవీన్ గౌడ్, బద్రుద్దిన్ ,రామకృష్ణ, నరేందర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఏ రహీం, కొండూరి మురళి పంతులు, షేర్ మణెమ్మ, శోభారాణి, కల్పన, సుజాత, యాదగిరి, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, నవీన్, గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**- ఓటర్ నమోదులో బిఎల్ఓల ప్రత్యేక పాత్ర.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నిజం న్యూస్)18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరును నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ సర్వే చేయాలని బూతు లెవల్ అధికారులను ఆదేశించారు. సోమవారంజిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అదనపు కలెక్టర్లు మయాంకుమిత్తల్,అశోక్ కుమార్, తో కలిసి తాసిల్దారుల ట్రైనింగ్ లో మాట్లాడుతూ బి. యల్. ఓ. ల ముఖ్య పాత్ర అన్నారు.జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని అన్నారు.ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు 100 శాతం వెరిఫికేషన్ మరియు పోలింగ్ స్టేషన్ మార్పు అవసరం ఉంటే చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించాలని అన్నారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. అలాగే ఫారం 6, 6ఏ, 6 బి గురించి వివరించారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని సూచించారు. వివిధ మండలాల తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

(నిజాం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాట్లాడుతూవనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 80 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ గారు అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి రాజీవ్ గాంధీ గారు ఒక దూర దృష్టితో భారతదేశాన్ని అగ్ర రాజ్యాంగ తీర్చిదిద్దాడు అనేక విప్లవాత్మకమైన సంస్కరణలు చేయడం వల్లనే భారతదేశం ఇంత సురక్షంగా ఉన్నదంటే ఆయన సంస్కరాల వల్లనే ఆయన దేశానికి చేసిన సేవలు గాని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గాని ఎప్పటికీ మరువలేము భారతదేశ అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ధృవతార సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారు భౌతికంగా ఆయన లేనప్పటికీ ఆయన చేసిన సేవలు మేము ఎప్పటికీ కొనసాగిస్తున్నాం రేపు రాబోయే కాలంలో రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంది మా గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి గారి నాయ కత్వంలో మా గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి గారి నాయకత్వంలో మేము ముందుకు వెళ్దాం అని ప్రసంగించారుఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్ నక్క రాములు విభూతి నారాయణ జంపన్న భాష నాయక్ నాయక్ సుమిత్ర యాదగిరి లక్ష్మీ రవి యాదవ్ భువనేశ్వరి శ్యామ్ జయసుధ మధు గౌడ్ సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వినోద్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ

**వెల్గటూర్ ఆగస్టు 20(నిజం చెపుతాం )**



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా మంగళవారం రోజున వెల్గటూర్ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు..

# ప్రజల సుఖసంతోషాలకు పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్**



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 20 (నిజం న్యూస్) గ్రామదేవతలను భక్తి ప్రపత్తులతో పూజించే పండుగ పోచమ్మ బోనాల పండుగని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ అన్నారు. శ్రావణమాసం7 పురస్కరించుకొని దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బోనాల పండుగను జరుపుకుంటున్న పట్టణ గ్రామ ప్రజలకు పోచమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీచుపల్లి యాదవ్ మాట్లాడుతూ మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో పసుపు, కుంకుమతో అలంకరించి.. తలపై పెట్టుకుని డప్పుతో ఆటగాళ్ళుతో అమ్మవారిని దర్శించుకుంటారని.. కోళ్లు వేటపోతులు వంటి వాటికి మెడలో వేప మండలు కట్టి వ్యాధి నిరోధక శక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారని అన్నారు. ఇలా బోనాల సమర్పణ వల్ల దేవతలు శాంతించి అంటు వ్యాధులు రాకుండా కాపాడుతారని భక్తుల విశ్వాసంగా పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఈ బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20,( నిజం న్యూస్)మల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 80వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహా నేతకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... హైదరాబాద్ ఐటీ రంగానికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వేసిన పునాదులే కారణమని అన్నారు. దేశంలో రాజీవ్ కంప్యూటర్ యుగాన్ని సృష్టించారని చెప్పారు. యువత దేశ పరిపాలనలో భాగస్వామ్యం కావాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిందే రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకురాళ్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్. టీ, ఎస్ సి, ఓ బి సి నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు , సేవాదళ్, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఆహ్వానం



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 20 (నిజం న్యూస్): కొత్తకోట పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనాలని దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ కమిటీ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి మంగళవారం సాధారంగా ఆహ్వానం పలికారు. యాదవుల గోరుముద్దల వెన్నదొంగ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు శోభాయ మానంగా సాగే కార్యక్రమాలు తిలకించి అందరినీ ఆనందింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలకొండయ్య యాదవ్, మాందాపూర్ లక్ష్మయ్య యాదవ్, 13వ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, శంకర్ యాదవ్, రాములు యాదవ్, అంజన్న యాదవ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కళ్యాణానికి హాజరైన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20 ( నిజం న్యూస్ )ఉప్పల్ హనుమాన్ నగర్ కాలనీ లో కోమటి రెడ్డి కృష్ణ రెడ్డి గారి అద్వర్యం లో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ కల్యాణానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అమ్మ వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీ సభ్యులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో రవీందర్ రెడ్డి గారు ,సల్ల ప్రభాకర్ రెడ్డి గౌరిగ మహేష్ ,ప్రశాంత్ రెడ్డి ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా చూస్తాం అది మా బాధ్యత

**- కొన్ని పొరపాట్ల వల్ల రుణమాఫీ వర్తించని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం, వాటిని త్వరలోనే పరిష్కరించి వారికి రుణమాఫీ వర్తింపజేస్తాం..**

**- గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన ఒక్క మంచి పని అయినా ఉందా**



వెల్గటూర్ ఆగస్టు 20(నిజం చెపుతాం )వెల్గటూర్ మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రోజున మండల స్థాయి వ్యవసాయం, రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అధికారులతో పలు అంశాలపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు..ఈ సంధర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సిఎం రేవంత్ రెడ్డికి ఇవ్వడం జరిగిందని,రైతు రుణమాఫీ పైన మాజీ మంత్రులు కేటిఆర్,హరీష్ రావు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు,రైతులకు అసత్యాలను చెప్తూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,2014 నుండి మీరు రైతులకు ఇచ్చిన ఏ మాటను అయినా నిలబెట్టుకున్నారా అని, దానిపైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని,మేము నూతనంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని,మన జిల్లాకు సంబంధించి సుమారు 69 వెలకు పైగా రైతులకు,ధర్మపురి నియోజక వర్గంలో 25 వేలకు పైగా రైతులకు రుణాలు మాఫీ చేయడం జరిగిందని, 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు,మాజీ మంత్రి రైతులనుండి మిల్లర్లు బస్తకు 5 కిలోలు తాలు తప్ప పేరుతో కట్టింగ్ చేస్తుంటే కనీసం రైతుల దగ్గరకి కూడా వెళ్ళలేదనీ,ఇట్టి రుణమాఫీకి సంబంధించి కొన్ని పొరపాట్లు,ఇబ్బందులు జరిగి కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు అట్టి రైతులకు సంబంధించి కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని,వాటిని కూడా త్వరలోనే పరిష్కరించి వారికి సాధ్యమైనంత త్వరగా రుణమాఫీ అయ్యేలా చూస్తామని,అది మా బాధ్యత అని, రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేస్తామని,వ్యవసాయ అధికారులు కూడా తగినంత లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందని జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి డిప్యూటేషన్ పైన కొంత మంది అధికారులను ఇక్కడ నియమించేటట్లు ఆదేశాలు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ అడుగుజాడలో నడవాలి

**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి.**



మహేశ్వరం, ఆగస్టు 20 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి ఒక్కరూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ 80 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తో కలిసి రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక కంప్యూటర్ యుగానికి మలుపు తిప్పిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. అతి చిన్న వయసులోనే ప్రధాని పదవి దక్కించుకొని ఎంతో సమర్థవంతంగా పనిచేసే భారతదేశానికి ఎన్నో సంస్కరణలు తేవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి సమాన అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. సమ సమాజ నిర్మాలనకు కృషిచేసిన గొప్ప రాజకీయ నాయకుడని ఆయన తెలిపారు. మాజీ ప్రధానిగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే నేటికీ కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా కవిత బాల్ రెడ్డి, సిద్దాల దశరథ, హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్, కేసరి యాదిరెడ్డి, ఎదు దొడ్ల సురేందర్ రెడ్డి, పైల్ల శేఖర్ రెడ్డి, పరశురాం, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి సన్నిధిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 20 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధిగాంచిన సూర్యగిరి ఎల్లమ్మ తల్లి సన్నిధిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలు చల్లగా ఉండాలని ఆమె వేడుకున్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రెడ్డి గల్ల రత్నం, టిఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు, కౌన్సిలర్లు సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, బాధావత్ రవి నాయక్, రెడ్డి గల్ల సుమన్, నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బంటు రమేష్, మాజీ ఎంపీపీ స్నేహ సురేష్, బుచ్చిరెడ్డి, శ్రీలత శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలి

చేవెళ్ల, ఆగస్టు 20 (నిజం న్యూస్) : హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ బాధితులు మంగళవారం చేవెళ్ల ఆర్డీఓ సాయిరాంను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల రెవెన్యూ సర్వేనెంబర్ 89, 90 లలో 2016లో లక్ష్మీనగర్ పేరిట వెంచర్ చేయగా తాము ప్లాట్లు కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. 2018లో బీజాపూర్ రహదారి విస్తరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని పేర్కొన్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లు బైపాస్ రహదారి కోసం సేకరిస్తున్నట్లు పేపర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ, పరిహారం మాత్రం అందలేదన్నారు. ఏడేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నట్లు బాధితులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బాధితులు రాజశేఖర్ రెడ్డి, బస్వరాజ్, సందీప్ కుమార్, వేణు, శివకుమార్, రాజేందర్ రెడ్డి, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రామన్నపేట నిజం చెపుతాంఆగస్ట్ 19విద్యా భారతి హై స్కూల్ 2002బి 2003 సంవత్సర విద్యార్థులు జనంపల్లి అమృత కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా నాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మాన సత్కారం చేశారు విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా ఒకరిని ఒకరు పలుకరిస్తూ సంతోషాన్ని వ్యక్తంచేశారు విద్యా భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య ఉమా,ఖయ్యాం,రహీం వెంకటరమణ రెడ్డి లతీఫ్,వెంకటేశం,శ్రీధర్ స్వామి గిరిధర్,పరశురాములు లతీఫ్ విద్యార్థులు అనిత రమాదేవి ఝాన్సీ పద్మ సంతోషి లావణ్య రాధిక ఉష ప్రసాద్ బిక్షపతి అశోక్ శ్రీకాంత్ తౌసిఫ్ విజయ్ వినయ్ రవి నవీన్ భాస్కర్ ఉపేందర్ వెంకటేశం శీను నరేందర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



చేవెళ్ల, ఆగస్టు 20 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల కేంద్రంలో నిర్మాణం అవుతున్న బస్టాండ్ నిర్మాణ పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా, నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేసి, బస్టాండ్ ప్రారంభానికి మార్గం సుగమం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సున్నపు వసంతం, బండారి ఆగిరెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, పెంటయ్య గౌడ్, శంకర్, టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం

**- ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం.**
**- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.**



మహేశ్వరం, ఆగస్టు 20 నిజం, న్యూస్ ప్రతినిధి:సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తామని, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకున్నదని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రావిరా లాలలో జరుగుతున్న సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దయతో తెలంగాణ ప్రజలు చల్లగా ఉండాలని ఆయన వేడుకున్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి మరో మహానగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే ఇక్కడి ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం నాయకులు ఏనుగు జంగారెడ్డి, కృష్ణా నాయక్, జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెరువులు,కుంటలపై గద్దలా వాలుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు

**- రాజకీయ నాయకుల, ప్రభుత్వ అధికారుల చేతివాటమేనా?**
**- కబ్జాదారుల నుండి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజల వేడుకోలు..**



మాడ్గుల ఆగస్టు 19 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలో రాజకీయ నాయకులు,ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై చట్టంలో ఉన్న లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొని కబ్జాలు చేసే వారికి వత్తాసు పలుకుతు మండలంలోని చెరువుల శిఖం భూములపై ,ప్రభుత్వ భూములపై గద్దలా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాలుతున్నారని ఆయా గ్రామాలలోని ప్రజలు,బాధితులు బాహటంగా విమర్శలు గుప్పిస్తున్నారు.ధరణిలో ఉన్న లొసుగులను కొంతమంది ఆసరాగా చేసుకుని మాడ్గుల మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామంలోని రంగసముద్రం చెరువును, అప్పారెడ్డిపల్లిలోని కొత్తచెరువును,బ్రాహ్మణపల్లిలోని చెరువును,మాడ్గుల చెరువు,ఇర్విన్ లోని కొత్తచెరువు భూములను కబ్జా చేస్తు చెరువు ఆనవాళ్లు లేకుండ జెసిబిలతో అక్రమంగా పట్టాలు పొందిన(కబ్జాదారులు) చదును చేస్తున్నారని ఆయకట్టు రైతులు గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే వారే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల పాత బ్రాహ్మణ పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని సైతం కొందరు పట్టాదారులు ఆక్రమించుకున్న సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు రాజకీయ నాయకులకు తలోగ్గి చర్యలు తీసుకోకపోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనాప్పటికీ చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు ఏదో ఒక రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మాజీ ప్రజాప్రతినిధుల కనుసైగల మధ్య పనిచేయడం వెనుక మామూల మత్తు దాగుందని ఇప్పటికైనా మండలంలో జరుగుతున్న కబ్జాల పర్వానికి తెరదించేలా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు మండల స్థాయి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి మండలంలో కబ్జాలకు గురైన చెరువులను,ప్రభుత్వ భూములను కాపాడాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# "ప్రతిరోజు పర్యావరణ ప్రతిజ్ఞ"

**- ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతిజ్ఞను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కోదండరాం..**




హైదరాబాద్ ఆగస్టు 20 (నిజం చెపుతాం)ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గం రూపొందించిన "ప్రతిరోజు పర్యావరణ ప్రతిజ్ఞ" కార్యక్రమ పోస్టర్లను తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్,తెలంగాణ ఉద్యమ రథసారథి,శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా మరియు సామాజిక తెలంగాణ జేఏసీ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు,హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ , డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు డాక్టర్ డి రామచంద్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ముఖ్యమంత్రి తెలంగాణ వనమహోత్సవం ద్వారా ప్రజలందరిని కాలుష్యరహిత సమాజ నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందిస్తున్నారు ప్రజలందరి సహకారంతో దేశానికే ఆదర్శవంతమైన పరిపాలన కొనసాగిస్తున్నారు ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకి మా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది అని అన్నారు మరియు తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకుల సమక్షంలో తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చి రెడ్డి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు గార్ల సమక్షంలో ప్రతిజ్ఞ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం సార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేయడం మనందరికీ గర్వకారణం భవిష్యత్తులో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం మానవ మనుగడ కోసం జీవజాతి సంరక్షణ కోసం చేయుము అన్ని కార్యక్రమాలకు నా నుంచి తెలంగాణ ఉద్యమ సంస్థల నుంచి తెలంగాణ సమాజం నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ విద్యార్థి లోకాన్ని చైతన్యవంతులను చేయడం కోసం మహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకోవడం మనందరికీ గర్వకారణం మా రెవిన్యూ ఉద్యోగులు డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అనుబంధ సంఘాలు పర్యావరణ పరిరక్షణ కోసం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యతను అందిస్తుంది ప్రతి ఒక్కరు విధిగా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు అవ్వాలి అందుకోసం మా వంతు తోడ్పాటు అందిస్తామన్నారు ఈ సందర్భంగా తొమ్మిదో నిజాం నవాబ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సమస్త అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర గారు ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి ట్రెజరర్ రిజ్వాన్ అహ్మద్ చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించాలి ప్రకృతిని కాపాడుకోవడం అంటే దైవాన్ని పరిరక్షించుకోవడమే అన్ని మతాలు అన్ని గ్రంథాలు పర్యావరణంతోనే ముడిపడి ఉన్నాయి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపును స్వీకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు భద్ర మాట్లాడుతూ పౌర సమాజం ఉద్యమ సంఘాలు రాజకీయ పార్టీలు ప్రభుత్వం ప్రతి ఒక్కరు కూడా రేపటి తరం కోసం ఆలోచించాలన్న ఒకే ఒక లక్ష్యంతో ప్రతిరోజు పాఠశాలల్లో విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ ఇప్పటికే వందకు పైచిలుక పాఠశాలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతిజ్ఞ కార్యక్రమం ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది ఇకముందు దీన్ని జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతి విద్యార్థి తన విద్యార్థి సదస్సులో కనీస బాధ్యతగా కార్యక్రమాల రూపొందిస్తున్నామన్నారు. ఇందుకు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయ లోకం జర్నలిస్టులు మేధావులు అందరి మద్దతు తోడ్పాటు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు..

# అధునాతన హంగులతో ఎంబీఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభం



చేవెళ్ల, ఆగస్టు 20 (నిజం న్యూస్) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని నాన్‌చేరు అనుబంధ గ్రామమైన కిష్టాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో బీఆర్ఎస్య నాయకులు మంగలి బాల్ రాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక హంగులతో నిర్మించిన ఎంబీఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి సినీ నటులు మోహన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, నిర్వాహకులు మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, తన తనయుడు యాదగిరి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహాది శుభకార్యాలు, పుట్టిన రోజు వేడుకలు తదితర అన్ని రకాల శుభకార్యాలకు అనుకూలంగా విశాలమైన ప్రత్యేక గదులతో ఎంబీఆర్ కన్వెన్షన్ హాల్ ను నిర్మించారన్నారు. అధునాతన హంగులతో, అన్ని వసతులతో పూర్తి స్థాయి ఏసీ హాల్ లతో సుందరంగా తీర్చిదిదద్దినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు కన్వెన్షన్ హాల్ నిర్వహకులు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



మహేశ్వరం, ఆగస్టు 20 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాదర్ గుల్ మాతృదేవో భవ అనాథ ఆశ్రమంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు నేటికీ అమలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పిసిసి మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, నాయకులు బంగారి బాబు, ఎర్ర జైహింద్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మర్రి హనుమంత రెడ్డి, కందాడి శ్రీరాం రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, సుభాన్ యాదవ్, పేతుల్ల ఆనంద రెడ్డి, పుట్టగళ్ల జగన్, బంగారి అశోక్, గట్టు బాలక్రిష్ణ, సుర్ణగంటి విజయ్, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, పెద్దబావి బాబు, టేకుల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథాన్ని చాటుకున్న ట్రాఫిక్ సీఐ

**- ప్రమాదాల నివారణకు జాతీయ రహదారిపై పడిన గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు**



చేవెళ్ల, ఆగస్టు 20 (నిజం న్యూస్) :ఆయన ఓ పోలీస్ అధికారి. నిత్యం ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో తలమునకలై ఉంటూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పిస్తుంటారు. పోలీసులంటే శాంతి భద్రతలు కాపాడమే కాకుండా ప్రజలకు తమ వంతు సాయం చేయాలనే సేవాగుణం కలిగి ఉంటారని చాటుకున్నారు చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ ముందు జాతీయ రహదారి వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి చెరువును తలపిస్తూ వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. సామాజిక బాధ్యతగా వాహనదారులు, స్థానికుల ఇబ్బందులను గుర్తించిన చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం తన సిబ్బందితో కలిసి సొంత ఖర్చులతో సిమెంట్, కంకర మిశ్రమం తెప్పించి జేసీబీ సహాయంతో ఆ గుంతలను చదును చేయించారు. జాతీయ రహదారిపై గుంతలను సీఐ పూడ్పించడం పట్ల స్థానికులతో పాటుగా వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. గుంతలను పూడ్చి సీఐ నలుగురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సమస్య పలుమార్లు వార్త దినపత్రికలలో, సోషల్ మీడియాలో వచ్చినా, నిత్యం వాహనదారులు నరకం అనుభవించినా, ఆర్అండ్‌బీ అధికారుల్లో ఉలుకూ పలుకూ లేకపోవడం పట్ల పలువురు మండిపడుతున్నారు.

# రాఖితో అన్నదమ్ముల దురలవాట్లను మాన్పియండి



– పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్..

మాడ్గుల ఆగస్టు 19 (నిజం చెపుతాం) ఆత్మీయత,అనురాగానికి నిదర్శనంగా నిలిచే రక్షా బంధనంతో సోదరుల దురలవాట్లకు బంధనం వేయాలని పొగాకు,దూమపానం అలవాట్లు మనరా అంటు సోదరీమణులు,అన్నా దమ్ముల చేత ప్రతీణ చేయించాలని పౌరసరఫరాల శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డిటి పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ మహిళా లోకాన్ని కోరారు.శక్తికి రూపమైన మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏమి లేదని రఘునందన్ అభిప్రాయ పడ్డారు.అక్కచెల్లెల్లు తమ సోదరులకు రక్షా బంధనం చేశాక అన్నా.. ప్లీజ్ పొగాకు,అలవాటు మానరా తమ్ముడు ధూమపానం మానరా ప్లీజ్ అని ఒట్టు పెట్టించుకుని మార్పు సాధ్యమయ్యేలా చూడాలని రఘునందన్ మహిళా లోకాన్ని కోరారు.కటువుగా,కర్కశంగా సాధించలేని అసాధ్యాలు ప్రేమతో సాధ్యమౌతాయని రఘునందన్ అభిప్రాయపడ్డారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



మహేశ్వరం, ఆగస్టు 20 నిజం, న్యూస్ ప్రతినిధి: గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జలపల్లి చెరువులో మంగళవారం చోటు చేసుకుంది. పహాడీ షరీప్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయసుగల వ్యక్తి జెల్పెల్లి చెరువులో మృత దేహం లభ్యమైందని అన్నారు. ఎత్తు 5.5 అడుగులు, హిందూ వ్యక్తిగా గుర్తించినట్లు చెప్పారు. గత ఐదు ఆరు రోజుల క్రితం చెరువులో పడి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపారు. అనుమానం ఉన్నవారు ఇతర వివరాలకు పహాడీ షరీఫ్ పోలీసులు స్టేషన్ లో సంప్రదించాలని అన్నారు.

# 7వ తరగతి విద్యార్థి అదృశ్యం



చేవెళ్ల, ఆగస్టు 20 (నిజం న్యూస్) : 7వ తరగతి విద్యార్థి అదృశ్యమైన సంఘటన చేవెళ్ల మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో నివాసముంటున్న వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండియెల్కచర్ల గ్రామానికి చెందిన కాజమోని నర్సిములు(38) తండ్రి మొగులయ్య లేబర్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ గత కొన్నాళ్ల నుంచి చేవెళ్ల మండల కేంద్రంలో నివాసముంటున్నాడు. తన కుమారుడు శ్రీకాంత్(13) చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నాడు. కాగా రోజు మాదిరిగానే మంగళవారం పాఠశాలకు వెళ్ళాడు.

